13-07-2025
ఆదివారం
మల్కాజిగిరి

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 03 | సంచిక : 50 | పేజీలు : 8 | వెల : 5
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
jayabherinews
JB జయభేరి

# ఇందిరమ్మ క్యాంటీన్లు..
## అన్న క్యాంటిన్ తరహాలోనే ప్లాన్

**మెనూ సిద్ధం**

**ఇడ్లీ, పూరీ, ఉప్మా, పొంగల్‌తో పాటుగా మిల్లెట్ టిఫిన్లు కూడా అందించనున్నారు...**




**జయభేరి, హైదరాబాద్, జూలై 12:**

తెలంగాణలోని రేవంత్ సర్కార్.. ఇందిరమ్మ క్యాంటీన్లను తెచ్చేందుకు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ నగరం అంతటా ఇందిరమ్మ క్యాంటీన్లు తెరిచి.. వాటి ద్వారా పేద వారికి అతి తక్కువ ధరకే అనగా కేవలం 5 రూపాయలకు రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ప్రణాళికలు రెడీ చేస్తోంది. త్వరలోనే నగర వ్యాప్తంగా ఇందిరమ్మ క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుతం నగరవ్యాప్తంగా మధ్యాహ్నం వేళ రూ.5కే భోజనం పెడుతూ.. పేద వారి కడుపు నింపుతున్న అన్నపూర్ణ క్యాంటీన్లనే.. ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చనున్నారు. ఇకపై వీటిల్లో మధ్యాహ్న భోజనంతో పాటుగా ఉదయం పూట టిఫిన్ కూడా అత్యంత తక్కువ ధరకే అందించేందుకు రేవంత్ సర్కార్ ముందుకు వచ్చింది.దీనిలో భాగంగా ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా అందించబోయే టిఫిన్లకు సంబంధించి.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) మెనూ సిద్ధం చేసింది. వీటిల్లో ఇడ్లీ, పూరీ, ఉప్మా, పొంగల్‌తో పాటుగా మిల్లెట్ టిఫిన్లు కూడా అందించనున్నారు. జీహెచ్ఎంసీ నిర్ణయం మేరకు.. ప్రజల నుంచి ఒక్కో టిఫిన్‌కు కేవలం రూ.5 మాత్రమే వసూలు చేయనుంది. జీహెచ్ఎంసీలో వడ్డించే టిఫిన్‌కు సాధారణంగా రూ.19 ఖర్చవుతుండగా.. జనాల నుంచి రూ.5..

...మిగతాది 2 లో



# వాడు చెప్పుడు సరే"
# మనం వినుడు సరే.?

- సన్న బియ్యం లో 50% నూకలే
- సిఎం తీరు బస్తీమే సవాల్ తెల్లారితే పరార్...
- అమ్మ ఒడి వాహనానికి డీజిల్ పోయలేని దౌర్భాగ్యం
- మహాలక్ష్మి పథకం అమలు చేయకపోతే మహిళా ఉద్యమమే,
- జాగృతి అధినేత్రి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.
- షాద్ నగర్ పర్యటనలో రేవంత్ సర్కార్ పై ఫైర్..
- కాకునూరులో మహాలక్ష్మి పథకం అమలు కోసం పోస్ట్ కార్డు ఉద్యమానికి శ్రీకారం.
- సోనియాగాంధీకి స్వయంగా పోస్ట్ కార్డు పంపించిన ఎమ్మెల్సీ కవిత
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించండి.
- పాలమూరు ప్రాజెక్టు పనులు 90% పూర్తి చేసిన కేసీఆర్
- పైసా అప్పు పుట్టడం లేదని తెలంగాణ ఇజ్జత్ తీస్తున్న రేవంత్ రెడ్డి.
- కాకునూరు, వేములనర్వలో ఎమ్మెల్సీ కవితకు అభిమానుల భారీ స్వాగతం


**జయభేరి, హైదరాబాద్ :**

మహిళలు మహాలక్ష్మిలని ప్రతినెల 2500 ఇస్తానని ఇవ్వలే.. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇస్తానని ఇవ్వలే, ఉచిత బస్సులను బస్సులు తగ్గించిండు.. విద్యార్థులకు స్కూటీలు కొనిస్తామని మోసం చేసిండు. సన్నబియ్యంలో 50% నూకలే, సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే అమ్మ ఒడి వాహనాలకు డీజిల్ పోయలేని దౌర్భాగ్య పరిస్థితి? పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం. విద్యార్థులకు స్కూటీ ఇస్తానని మోసం, పేదోడి గుడిసెను హైడ్రాతో కూల్చుతారు. పెద్దోడి ఇంటికి కాపలా ఉంటారు ఏమన్నా అంటే.. రాష్ట్ర అభివృద్ధికి పైసా అప్పు పుట్టడం లేదని తెలంగాణ ఇజ్జత్ తీస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనకు అవసరమా వచ్చే స్థానిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించండి అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రజలకు పిలుపునిచ్చారు.

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కిశంపేట మండలం వేముల నర్వ, కాకునూరు గ్రామాల్లో కవిత పర్యటించారు. మండలంలోని కాకునూరు గ్రామంలో మహాలక్ష్మి పథకం

...మిగతాది 2 లో

# బనకచర్ల ప్రాజెక్ట్ చంద్రబాబుకి ఏటీఎం




- అడ్వాన్స్ మొబైలైజేషన్ కోసమే తెరమీదకు బనకచర్ల
- పోలవరం ఇష్యూను డైవర్ట్ చేసేందుకు బనకచర్ల అంటూ బాబు తిరుగుతున్నారు
- అటవీ శాఖ అనుమతులు రావని చంద్రబాబుకి తెలుసు

**జయభేరి, విజయవాడ:**

కడప వైఎస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీవోయే అధికారులను కలిశాం. గత ప్రభుత్వ హయంలో సీవోయే అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. దాంతో వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్య

...మిగతాది 2 లో



# ఇటుకుల పహాడ్ రోడ్డు విజ్ఞాపన..

పే 2



# అత్యుత్తమ ప్రతిభకు గోల్డ్ మెడల్స్

- నల్సార్ లో 22వ స్నాతకోత్సవంలో పాల్గోన్న సిజేఐ, సీఎం రేవంత్

**జయభేరి, హైదరాబాద్ :**

ప్రతిష్టాత్మక నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా 22 వ స్నాతకోత్సవంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ తో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా చాన్సెలర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (తాత్కాలిక) జస్టిస్ సుజయ్ పాల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ విద్యార్థులను ఉద్దేశించి దిశానిర్దేశం చేయగా, ఈ స్నాతకోత్సవంలో హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు మాజీ న్యాయమూర్తులు, న్యాయ కోవిధులు, యూనివర్సిటీ వైస్ చాన్సెలర్ శ్రీకృష్ణ దేవ రావు తో పాటు న్యాయవాదులు హాజరయ్యారు. ఈ స్నాతకోత్సవంలో వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు న్యాయమూర్తులతో కలిసి ముఖ్యమంత్రి గోల్డ్ మెడల్స్ బహూకరించారు. జస్టిస్ సుజయ్ పాల్ డాక్టరేట్ సాధించిన వారితో పాటు ఎల్ఎల్ఎం, ఎంబీఏ, బీఏ ఎల్ఎల్ బీ (హానర్స్) పీజీ డిప్లమా పొందిన విద్యార్థినీ విద్యార్థులకు పట్టాలు అందజేశారు. చట్ట సంబంధమైన వివిధ అంశాలపై నిపుణులు రాసిన పలు పుస్తకాలను ఈ వేదికగా ఆవిష్కరించారు.

# ఒక్కడుగా గెలిచి.. ఒంటరి వాడై...



**జయభేరి, హైదరాబాద్, జూలై 12:**

తెలంగాణ రాజకీయాల్లో ఖట్టర్ హిందూగా పేరు తెచ్చుకున్న రాజాసింగ్.. హిందుత్వ పార్టీ అయిన బీజేపీ నుంచి దూరం అయ్యారు. ఇటీవలె కాషాయ పార్టీకి రాజాసింగ్ రాజీనామా చేయగా.. తాజాగా పార్టీ హైకమాండ్ ఆమోదం తెలపడంతో బంధం తెగిపోయింది. దీంతో దశాబ్ద కాలంగా తెలంగాణ బీజేపీలో తన వంతు పాత్ర పోషించిన రాజాసింగ్ .. ఇప్పుడు ఒంటరిగా పార్టీని వీడారు. ఒకానొక దశలో బీజేపీ అభ్యర్థులంతా ఓడిపోయిన సమయంలో ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్.. పార్టీ పీకల్లోతు కష్టాల్లో ఉన్న సమయంలో అండగా నిలిచారు. ఓసారి పార్టీ నుంచి సస్పెండ్ చేసినా.. మళ్లీ తనకు ఉన్న పర్సనల్ ఇమేజ్ కారణంగా నిషేధం ఎత్తేసే పరిస్థితిని కల్పించి..

...మిగతాది 2 లో

# ఇన్సూరెన్స్ కోసం అత్తను చంపిన అల్లుడు

**మెదక్, జూలై 12:**

సిద్దిపేట జిల్లా తొగుట మండలం పెద్దమాన్‌సాన్‌పల్లి శివారులో ఇటీవల జరిగిన కారు ప్రమాదం కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో 60 ఏళ్ల రామవ్వ మృతి చెందగా, ఇది ప్రమాదం కాదని, హత్య అని పోలీసుల విచారణలో తేలింది. రూ. 60 లక్షల ప్రమాద బీమా కోసం అల్లుడే సుపారీ ఇచ్చి హత్య చేయించినట్లు గుర్తించారు. వివరాల ప్రకారం, పెద్దమాన్‌సాన్‌పల్లి శివారులో ఈ నెల 7న కారు ఢీకొని రామవ్వ మృతి చెందింది. ఆమె అల్లుడు వెంకటేశ్ ప్రమాదం జరిగిందని ఫిర్యాదు చేశాడు. కేసును విచారించిన పోలీసులు, ప్రమాద బీమా కోసం అల్లుడు ఈ హత్య చేయించినట్లు నిర్ధారించారు. వెంకటేశ్ గతంలో అత్తపై పలు రకాల బీమా పాలసీలు తీసుకున్నాడు. ఈ క్రమంలో బీమా డబ్బుల కోసం ఆమెను కారుతో ఢీకొట్టి చంపేందుకు కరుణాకర్ అనే వ్యక్తితో ఒప్పందం కుదుర్చుకున్నాడు. తాను చెప్పినట్లు చేస్తే బీమా సొమ్ములో సగం ఇస్తానని అతనికి చెప్పాడు. ఆ తరువాత, పొలం పనుల నిమిత్తమని చెప్పి వెంకటేశ్ అత్తగారిని ఊరికి తీసుకువచ్చాడు. పథకం ప్రకారం ఈ నెల 7న రాత్రి పొలం నుంచి ఆమెను ఒంటరిగా ఇంటికి పంపించాడు. నడుచుకుంటూ వెళుతున్న ఆమెను కరుణాకర్ కారుతో ఢీకొట్టాడు. వెంకటేశ్, కరుణాకర్‌కు ఒక అద్దె కారును సమకూర్చాడు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా డ్రైవర్‌ను గుర్తించగా, కరుణాకర్ విచారణలో నేరం అంగీకరించాడు.



# ఊపిరి పీల్చుకుంటున్న ప్రజలు

- బిఫోర్ - ఆఫ్టర్ లా మారిన నగరంలోని నాలాలు
- నగరంలో పెద్దఎత్తున పూడిక తీత పనులు
- హైడ్రా రంగంలోకి దిగడంతో మారిన పరిస్థితి

**జయభేరి, హైదరాబాద్ :**

నగరంలో నాలాల పరిస్థితి బిఫోర్ ఆఫ్టర్ లా మారింది. హైడ్రా రంగంలోకి దిగడంతో నాలాల్లో, కల్వర్టుల వద్ద పూడికతీత పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయి. హైడ్రా మాన్సూన్ ఎమర్జెన్సీ టీంలు, DRF బృందాలు సంయుక్త ఆధ్వర్యంలో కల్వర్టులు క్లియర్ అవుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు, థర్మోకోల్, చెత్త, పిచ్చి మొక్కలను తొలగించడంతో పూడుకు పోయిన నాలాలు, కల్వర్టులు తెరుచుకున్నాయి. లారీలకొద్దీ చెత్తను తొలగించడంతో వరద సాఫీగా వెళ్లేందుకు మార్గం సుగమం అయ్యింది. తొలగించిన చెత్తను వెంటనే ఆ పరిసరాల్లోంచి తరలించడంతో నివాసితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఈ నెల 1వ తేదీ నుంచి హైడ్రా మాన్సూన్ ఎమర్జెన్సీ టీంలు, హైడ్రా DRF బృందాలు సంయుక్తాధ్వర్యంలో ఆపరేషన్ నాలా, కల్వర్టుల క్లీనింగ్ పనులు మొదలయ్యాయి. GHMC పరిధిలో మొత్తం నాళాలను, కల్వర్టులను, ముంపు ముప్పు ఉన్న ప్రాంతాలను ఈ బృందాలు జల్లెడ పట్టాయి. GHMC, జలమండలి సహకారంతో నాలాలు, కల్వర్టుల క్లీనింగ్ పనులను ముమ్మరం చేశాయి. వర్షం పడినప్పుడు వరద నీరు నిలబడకుండా, రోడ్లపై ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా పర్యవేక్షించే బృందాలు... వర్షం లేని ఖాళీ సమయాన్ని నాళాలు, కల్వర్టులు, మ్యాన్ హోల్స్ క్లియర్ చేసే పనుల్లో నిమగ్నమయ్యాయి.

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## మనం వినుడు సరే..?

అమలు కోసం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి పోస్టు కార్డు ఉద్యమానికి ఈ సందర్భంగా శ్రీకారం చుట్టారు. కాకులూరు గ్రామంలో మహిళల చేత మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా ప్రతినెల రూ.2500 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వారి చేత కార్డులను పోస్టు బాక్స్ లో వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో హామీలను ప్రజలకు ఇచ్చారని తప్పుడు వాగ్దానాలతో గద్దెనెక్కారని విమర్శించారు. రేవంత్ రెడ్డి తెలంగాణకు తక్కువ ఢిల్లీకి ఎక్కువని రాష్ట్ర పాలన వదిలేసి ఢిల్లీలో అధిష్టానం చుట్టూ తన కృషి కాపాడుకోవడానికి విమానాల్లో ఎక్కువగా తిరుగుతుంటారని కవిత ఎద్దేవా చేశారు.

**వాడు చెప్పుడు సరే:**

వాడు చప్పుడు సరే మనం వినుడు సరే అన్నట్టు రేవంత్ రెడ్డి సర్కార్ పాలన మారిందని ఎమ్మెల్సీ కవిత విమర్శలు గుప్పించారు. గత ఎన్నికల సందర్భంగా మహిళలకు ప్రతినెల మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. ఒక కాకులూరు గ్రామంలోని 1100 మహిళలు ఉన్నారని ప్రభుత్వం వచ్చి 18 నెలల కాలంలో వారికి కనీసం నెలకు 2500 రూపాయలు చొప్పున 5 కోట్ల రూపాయలు ఈ గ్రామానికి బకాయి ఉన్నాడని కవిత లెక్కలు వేసి మరియు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి కోసం ఒక లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి ఆహామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి అమ్మకు అన్నం పెట్టని వాడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. పొద్దున లేస్తే కేసీఆర్ను రాజకీయంగా తిట్టడం తప్ప అభివృద్ధి చేతకాని రేవంత్ రెడ్డిని ఏమనాలని కవిత ప్రశ్నించారు. సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే అమ్మ ఒడి వాహనానికి డీజిల్ పోయలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని మీడియాలో అమ్మఒడి వాహనాన్నీ నెట్టుకుంటూ వెళ్లిన వార్తలు పత్రికల్లో చదివానని విచారం వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్ లకే రేవంత్ రెడ్డి సర్కార్ ఉద్యోగాలు భర్తీ చేసిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పైసా అప్పు పుట్టడం లేదని తెలంగాణ రాష్ట్ర పరువు తీస్తున్నాడని కవిత విమర్శించారు. మూడు నెలల నుండి గ్రామాల్లో పింఛన్లు రాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 2000 పింఛను 4000 ఇస్తానని చెప్పి మోసం చేశాడని ఆరోపించారు.

## ఇందిరమ్మ క్యాంటిన్లు..

మిగతా రూ.14 ఖర్చును ప్రభుత్వమే భరించేందుకు సిద్ధమవుతుంది.హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ రూపొందించిన టిఫిన్ మెనూను అమలు చేయనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మిల్లెట్ ఆహారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రోజుకో రకమైన అల్పాహారాన్ని.. అత్యంత తక్కువ ధరకే సామాన్యులకు అందించనున్నారు. ఈ మెనూలో భాగంగా 6 రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో రకం టిఫిన్ వడ్డించనున్నారు. మెనూలో ఉన్న టిఫిన్ లిస్ట్ రోజు వారిగా ఇలా ఉండబోతుంది.

1వ రోజు: మిల్లెట్ ఇడ్లీ (3), సాంబార్, చట్నీ/పొడి
2వ రోజు: మిల్లెట్ ఉప్మా, సాంబార్, మిక్స్ చట్నీ
3వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ
4వ రోజు: ఇడ్లీ (3), సాంబార్, చట్నీ
5వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ
6వ రోజు: పూరీ (3), ఆలూ కూర్మా

ఇందిరమ్మ క్యాంటీన్లలో వడ్డించే ప్రతి టిఫిన్‌కు సరిపోయేలా ఖచ్చితమైన గ్రాముల వారీగా పదార్థ పరిమాణాలూ నిర్ణయించారు. ఉదాహరణకి మిల్లెట్ ఇడ్లీ తీసుకుంటే.. ఒక్కో ఇడ్లీ 45 గ్రాములు, సాంబార్ 150 గ్రాములు, చట్నీ 15 గ్రాములుగా ఉండనుంది. ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం జీహెచ్ఎంసీ 139 ప్రాంతాల్లో కొత్త కంటైనర్లను ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం మొత్తం రూ.11.43 కోట్ల ఖర్చు చేయనున్నారు. ఈ క్యాంటీన్‌లలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పాటిస్తూ, పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యం. పేద, మధ్య తరగతి ప్రజల కోసం రూపొందించిన ఈ పథకం.. వారికి తక్కువ ధరకే ఆరోగ్యకరమైన అల్పాహారాన్ని అందించడంలో మైలురాయిగా నిలవనుంది అంటున్నారు అధికారులు.

## ఊపిరి పీల్చుకుంటున్న ప్రజలు

హైడ్రా DRF అధికారులు క్షేత్రస్థాయిలో సర్కిళ్లవారీ ఈ బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. దీంతో నాలాలు, కల్వర్టులు రూపు రేఖలు మారాయి. పిచ్చి మొక్కలతో, పేరుకుపోయిన చెత్తతో ఉన్న మ్యాన్ హోల్స్, కల్వర్టులు యిప్పుడు ఊపిరి పీల్చుకుంటున్నాయి. మురుగు, వరద నీరు ముందుకు కదలకుండా ఉక్కిరిబిక్కిరి అయిన నాళాలు, కల్వర్టులు హమ్మయ్య అని సేదదీరుతున్నాయి. కాలువ పరిసరాల్లో నివాసముంటున్న ప్రజలు కూడా ఊపిరి పీల్చుకుంటున్నారు. కాలువల్లో నీరు సాఫీగా సాగిపోవడాన్ని చూసి హమ్మయ్య అనుకుంటున్నారు.

**నాలాల్లో ఆక్రమణలను తొలగించిన హైడ్రా**

నాలాల్లో చెత్తనే కాదు ఆక్రమణలను కూడా హైడ్రా తొలగించుతోంది. ఖైరతాబాద్ శ్రీధర్ ఫంక్షన్ హాల్ వద్ద బుల్కాపూర్ నాలా ఆక్రమణలను తొలగించింది. కూకట్పల్లి IDL చెరువు నాలా ఆక్రమణలను కూడా తొలగించింది. ఖైరతాబాద్ చౌరస్తా వద్ద నాలా కల్వర్టులో పెద్దఎత్తున పేరుకుపోయిన వ్యర్థాలను హైడ్రా యుద్ధప్రాతిపదికన తొలగించింది. లాంగ్ ఆర్మ్ JCB తో చెత్తతో పాటు థర్మోకోల్, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి లారీలకు నింపి తరలించింది. యిప్పుడు అక్కడ వరద సాఫీగా సాగడాన్ని చూసి స్థానికులు.. యిది కదా హైడ్రా అంటే అని కొనియాడుతున్నారు.

## బనకచర్ల ప్రాజెక్ట్ చంద్రబాబుకి...

గోచరంగా మారాయి. సీవోయే అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా. అనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉంది. రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీవోయే అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. డిల్లీ స్థాయిలో సీవోయే న కలుస్తాం అని హెచ్చరించాము. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారని అన్నారు. నెల రోజుల్లో యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే డిల్లీకి వెళ్తాం. పోలవరం నుంచి అటెన్షన్ డైవర్ట్ చేయడానికే బనకచర్ల ప్రాజెక్ట్. బ్రహ్మాండమైన పోలవరం ప్రాజెక్ట్ ను చంపేశారు. పోలవరం ఆంధ్రరాష్ట్రానికి లైఫ్ లైన్. పోలవరం ఆంధ్రప్రజలకు ఇచ్చిన వాగ్దానం. కేంద్రం 25 వేల కోట్లు మిగులు కోసం ప్రాజెక్ట్ ను ముంచేశారు. ఆర్ అండ్ ఆర్ ఎగ్గొట్టేందుకు ఎత్తు తగ్గించారు. 2019 లెక్కల ప్రకారం పోలవరం అంచనా 55 వేల కోట్లు. 2024 లో సవరించిన అంచనా 30 వేల కోట్లు. 45 మీటర్ల నుంచి 41 మీటర్లకు ఎత్తు తగ్గించి 25 వేల కోట్లు మిగిల్చారు. ఇంత అన్యాయం జరుగుతుంటే ఒక్క ఎంపి P కూడా పార్లమెంట్ లో మాట్లాడలేదు. పోలవరం ప్రాజెక్ట్ ను ఒక బ్యారేజ్ గా మార్చారని అన్నారు. గ్రావిటీ ప్రాజెక్ట్ ను లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ గా మార్చారు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలను వెన్నుపోటు పొడిచినట్లే. బీజేపీకి చెడు కావొద్దు అని నోరు మూసుకున్నారు. బీజేపీ గుడ్ బుక్స్ కోసం,స్వార్థ రాజకీయాల కోసం ప్రాజెక్ట్ ను ఖూనీ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని తొత్తులుగా మారారని విమర్శించారు.

## డ్రైవర్ శ్రీనివాసులు అనుమానాస్పద మృతి

**చెన్నై:**

శ్రీకాళహస్తి జన సేన ఇంచార్జ్ నాయకురాలు వినుతకోట మాజీ డ్రైవర్ శ్రీనివాసులు మృతి చెందాడు. చెన్నై మింట్ పీఎస్ పరిధిలో మూడు రోజుల క్రితం అనుమానాస్పద డెడ్ బాడిని పోలీసులు గుర్తించారు. శ్రీనివాసులు చేతిపై ఉన్న జనసేన సింబల్, వినుత పేరు ఉండటం గుర్తించారు. వినుత కోట, ఆమె భర్త చంద్రబాబు ను తమిళనాడు పోలీసులు పిలిచారు. మృతదేహాన్నీ పోస్టుమార్టం నిమిత్తం చెన్నైలో ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. జూన్ 21 నుంచి శ్రీనివాసులు చేసిన ద్రోహానికి ...డ్రైవర్ శ్రీనివాసులు ను విధులు నుంచి తొలగిస్తున్నట్లు విపేతరెటా పత్రిక ప్రకటన చేసారు.

# ఇటుకుల పహాడ్ రోడ్డు విజ్ఞాపన..

**నా పేరు (ఇటుకుల పహాడ్ రోడ్డు...) నా ఊరు ఇటుకుల పహాడ్ అందుకే నా పేరు ముందు ఊరు పేరు వచ్చింది... జర నా బాధ వింటారా.. ఓపికతో కాస్త చదువుతారా... ఎక్కువగా చదువుకోలేదు... చదువుకునే వాళ్లకు సాయం చేసిన. వచ్చి పోయే వాళ్లకు ఆసరగా నిలిచిన, ఎడ్ల బండ్లు సైకిళ్లు నడుచుకుంటూ పోయే వాళ్లకు ఇలా ఎంతోమందికి నేను నా వంతు సహాయం చేసిన. కొంతవరకు నాకు వచ్చిన చదువు తో నా బాధను ఊరు వాళ్లకు, రోడ్డు వేసే వాళ్లకు చెప్పాలని అనిపించింది అందుకే ఇలా రాస్తున్న..**

✍ **జయభేరి, హైదరాబాద్ :**



14 ఏళ్ల క్రితం.. ముచ్చట ఇది..
ఇటుకుల పహాడ్ గ్రామం ఏర్పాటైన దగ్గర నుంచి నేను (రోడ్డు) బాగానే ఉన్నాను. వచ్చి పోయే వాళ్లకి, వాహనాలకి, అందరికీ మంచిగా పోయి రండని నన్ను నేను నున్నగా మలుచుకొని దారి చూపాను... గమ్యం చేరేలా సహాయ పడ్డాను. ఏమైందో ఏమో తెలియదు గానీ ఊరిలోని పెద్దలు కాసులకు మరిగారు. ఎందుకంటే.. మనుషులు స్వార్థ జీవులు కదా!?
కాలక్రమంలో నన్ను పూర్తిగా మర్చిపోయారు. అసలు పట్టించుకోలేదు. నా గురించి ఆలోచించనే లేదు... సమయానికి బస్సు వస్తే నా పిల్లలందరూ పాఠశాలకు వెళ్లి వచ్చేవారు. నకరెకల్ పట్టణానికి పోయి పని చూసుకొని వచ్చేవారు.. ఏమైందో ఏమో మా అక్క (ప్రకృతి)తో దోస్తీ కట్టారు మా ఊరి పెద్దలు.. ఇంకేముంది ప్రకృతి సంపాదన అంతా దోచేసుకున్నారు. అది చట్టపరంగా దోచుకున్నరా, ఎన్నో నాకు తెలియదు.
నా ప్రమేయం లేకుండానే నన్ను పూర్తిగా నాశనం చేశారు. గుంతల మాయం చేశారు. ఎలాగంటారా... లారీల నిండా మా అక్క సంపాదన తీసుకపోతుంటే గుండెలు పగిలేలా రోదించిన, ఎవరూ పట్టించుకోలేదు.. అక్కడక్కడ అతుకులు పెడుతూ ఆపరేషన్లు చేసిన నన్ను నా రూపురేఖల్ని మొత్తం మార్చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే గతం అంతా కడుపు పోతే.. నన్ను అడ్డం పెట్టుకొని ఎన్నో ఎలక్షన్ల అధికారం కూడా సంపాదించుకున్నారు మా ఊరోళ్ళు..గాపొద్దు మంత్రులు కూడా వచ్చి నాట్లేస్తాం ఇక్కడ అంటూ మీడియాలో శపదాలు కూడా చేశారు. తొందరపడ్డ నాకు మంచి రోజులు వస్తున్నాయని ఆశపడ్డ. ఆశ నెరవేరింది కానీ కాస్త బెంగ నా మనసులో మెదులుతోంది...





కానీ ఇప్పుడు.. 12 సంవత్సరాల సుదీర్ఘంగా ఎదురు చూస్తున్న నాకు (రోడ్డు )మళ్ళీ పునర్జీవం వచ్చినట్టు అనిపించింది. 14 సీట్ల వెడల్పుతో నా విస్తీర్ణం ఇరువైపులా గజం నర మట్టి రోడ్లతో నా రూపం రెండున్నర కిలోమీటర్ల వరకు ఉండేది. పెద్దలు దయ తలిచి మళ్లీ నా వైపు కన్నెత్తి చూసీ కనికరించారు. మా ఊరులో ఉన్న మా అన్న (ప్రభుత్వ పాఠశాల )నుంచి నన్ను బహు సుందరంగా తీర్చిదిద్దడానికి మూడున్నర కోట్లు తెచ్చుకున్నారంట... మొత్తానికి నా రూపురేఖలు మళ్లీ బాగుపడ తాయన్న ఆశ నాకు కలిగింది. నమ్మకం వచ్చింది.
అయ్యా రోడ్డు వేసే పెద్దలు మీకు నా (ఇటుకుల పహాడ్ రోడ్డు) ప్రణామాలు..! గ్రామంలో నుంచి మెయిన్ రోడ్డు వరకు నా వెడల్పు 14 ఫీట్ల తో కంకర ను గట్టిగా వేసి పర్మినెంట్ గా నిర్మాణాన్ని చేపట్టాలని ప్రార్థన చేసుకుంటున్నా. ఇరువైపులా గజం నర మట్టి రోడ్డు ఉండే విధంగా చూడాలని ప్రాధేయపడుతున్న. నన్ను నిర్మించే ముందు గతంలో ఏర్పడిన గుంటలన్ని వాటన్నింటిని నునుపు చేస్తూ కంకర ను పోసి బాగా తొక్కించే విధి విధానాలలో అవినీతి కాకుండా చూడాలని మొక్కుతున్న.. కంకర వేసే విషయంలో ఒకటవ సారి రెండవసారి ఎంత కంకర వేస్తారో ఎలా వేసుకుంటూ రావాలో పెద్దలు మీరే లెక్క చొప్పున నిర్మాణం చేయాలని ప్రాధేయపడుతున్న..
గ్రామంలో నుంచి వచ్చిన నా దారి బైపాస్ రోడ్డుకు వచ్చే 100 మీటర్ల దూరంలో పూర్తిగా నా వెడల్పు తగ్గింది.. ఎందుకంటే ఇటువైపు అటువైపు పొలాలు చేసే వ్యవసాయ రైతులు పట్టించుకునేవాడు లేకపోతే కట్టుబట్టలు కూడా పీకపోతారు అన్న సామెత ఉంది కదా అలా నా వెడల్పును పూర్తిగా తగ్గించారు. అందుకని దయుంచి 14 ఫీట్ల వెడల్పును ఎక్కడ తగ్గకుండా చూడాలని మొక్కుతున్న... అయ్యా అధికారులు మీరు తినండి తాగండి సంతోషంగా ఉండండి. కానీ నా ఊరి పరువును, నా రూపాన్ని పటిష్టంగా నిర్మించేందుకు కాస్త మనసుపెట్టి పని చేయండి... నేను ఎక్కువగా ఏమీ ఆశించను. నా ఊరు ఇటుకుల పహాడ్. నేను (రోడ్డ) లేక ఎన్నో అవమానాలు భరించారు. అగచాట్లు పడ్డారు నా బిడ్డలు.. అందుకే నేను (రోడ్డు) ను అని మీకు ముందే చెప్పాను... అన్నిట్లో అవినీతి జరుగుతుంది అని నా పిల్లలు దిగులు పడుతున్నారు... మీ సంతోషాలకు మీ జల్సాలకు నన్ను వాడుకుంటారు.. మీ పండుగలకు మీ కష్టాలకు మీ సుఖాలకు నేనే మీకు స్వాగతం పలుకుతాను. మీ సుఖాల్లో పాలుపంచుకుంటాను మీ దుఃఖాల్లో పాలు పంచుకుంటాను. మీ కుటుంబ సభ్యులకు ఊరికి దారి చూపిస్తుంటాను.
నేను లేకపోతే రాకపోకలు లేనే లేవు.
అయ్యా రోడ్డు వేస్తున్న పెద్దలు ...
మీకు ఏ పేరైనా ఉండొచ్చు.. కానీ
నా రూపాన్ని పటిష్టంగా చేయాలని దయతో
నా విన్నపాన్ని ఆలకిస్తారని
మీ అందరికీ చేతులెత్తి మొక్కుతున్న...
... ఇటుకుల పహాడ్
రోడ్డు ఆవేదన ఇది...




✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్
జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు,
రచయిత, సామాజిక ఉద్యమకారులు

## ఒక్కడుగా గెలిచి.. ఒంటరి వాడై...

మళ్లీ పార్టీలో చేరారు. ఇక తాను పార్టీలో చేరినప్పటి నుంచి వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్‌కు పార్టీలో అంతటి గౌరవం దక్కలేదనే వాదనలు సొంత పార్టీ శ్రేణుల్లోనే నెలకొన్నాయి.దూకుడైన వైఖరి, వివాదాస్పద వ్యాఖ్యలతో నిత్యం పార్టీని ఇరుకున పెట్టేలా చేయడ వల్లే రాజాసింగ్‌కు.. మరిన్ని బాధ్యతలు అప్పగించేందుకు అధిష్ఠానం మొగ్గుచూపలేదనే వాదనలూ ఉన్నాయి. ఒంటరిగా ఎదిగి, ఒకే ఒక్కడిగా నిలిచి, చివరికి పార్టీలో ఒంటరై తన ప్రస్థానాన్ని ముగించిన రాజాసింగ్ నేపథ్యాన్ని ఒకసారి గమనిస్తే..తెలంగాణలో ఒక సాధారణ కార్పొరేటర్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు టి. రాజాసింగ్. అనతి కాలంలోనే సక్సెస్‌ఫుల్ నేతగా ఎదిగారు. తెలుగుదేశం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చిన రాజాసింగ్.. 2009లో కార్పొరేటర్‌గా గెలిచారు. 2014 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి వెనక్కి తిరిగి చూసుకోలేదు. 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ గోషామహల్ నియోజకవర్గం నుంచి వరుసగా గెలిచి.. హ్యాట్రిక్ విజయాలు నమోదు చేశారు.2014 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 5 సీట్లను గెలుచుకోగా.. అందులో రాజాసింగ్ ఒకరు. ఇక 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో పోటీ చేయగా.. ఘోర పరాభవం చవిచూసింది. గోషామహల్ నుంచి పోటీ చేసిన రాజాసింగ్ ఒక్కరే విజయం సాధించి.. కమలం పార్టీ తరఫున అసెంబ్లీలో అడుగుపెట్టారు. అలాంటి రాజాసింగ్ ఇప్పుడు పార్టీని వీడటంతో బీజేపీ కార్యకర్తలు, హిందుత్వ వాదులు జీర్ణించుకోలేకపోతున్నారు. తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రాజాసింగ్ బీజేపీ నుంచి వెళ్లిపోవడం పార్టీకి తీరని నష్టమని పేర్కొంటున్నారు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఘోర అవమానం ఎదురైనా.. రాజాసింగ్ ఒంటరిగా గెలిచి.. కమలం పార్టీ పరువును కాపాడిన నేతగా నిలిచారు. అయితే, 2022లో ఇస్లాం మత పెద్ద మహమ్మద్ ప్రవక్తపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి నుపూర్ శర్మ.. చేసిన వ్యాఖ్యలు దేశంలోనే కాదు, అంతర్జాతీయంగా తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్నాయి. అయితే, నుపూర్ శర్మను బీజేపీ నుంచి సస్పెండ్ చేయగా.. ఆమె చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు మద్దతు ప్రకటించిన రాజాసింగ్.. ఆమెను సమర్థిస్తూ వీడియో విడుదల చేయడం తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలోనే 2022 ఆగస్ట్ 23వ తేదీన రాజాసింగ్‌ను బీజేపీ సస్పెండ్ చేసింది.అనంతరం 2024 అక్టోబర్ 22న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు సస్పెన్షన్ ఎత్తివేయడంతో రాజాసింగ్‌కు తిరిగి బీజేపీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కింది. రాజాసింగ్‌ను పార్టీలోకి తీసుకున్నా.. అధిష్టానంతో గ్యాప్ మాత్రం కొనసాగుతూనే వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణకు వచ్చినా.. ఆ సభలకు రాజాసింగ్ హాజరు కాకపోవడం గమనార్హం.2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున ఒక్కడే గెలవడంతో రాజాసింగ్‌కు శాసనసభా పక్షనేతగా అవకాశం వచ్చింది. అయితే, ఆ తర్వాత జరిగిన 2023 ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు రాగా.. మళ్లీ అవకాశం వస్తుందని ఆయన భావించారు. కానీ.. ఆ పదవిని బీజేపీ హైకమాండ్ ఏలేటి మహేశ్వర్ రెడ్డికి అప్పగించింది. అప్పటి నుంచి తీవ్ర అసంతృప్తితో ఉన్న రాజాసింగ్.. పార్టీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తరచూ వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తరచూ విమర్శలు కొనసాగిస్తూ వచ్చారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే వారితో కొందరు కీలక నేతలు టచ్‌లో ఉంటారని పరోక్షంగా కిషన్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. మేకప్ మెన్, రబ్బర్ స్టాంప్ అంటూ సెటైర్లు వేశారు.మరోవైపు.. శాసనసభా పక్షనేతగా అవకాశం రాకపోవడంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి కోసం రాజాసింగ్ ప్రయత్నాలు చేశారు. కానీ, పార్టీ మరోసారి రాజాసింగ్‌కు మొండిచేయి చూపించింది. మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావును పార్టీ కొత్త అధ్యక్షుడిగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో రాజాసింగ్ తీవ్రంగా కలత చెంది.. పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జూన్ 30వ తేదీన పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన రాజాసింగ్.. తనను ఎమ్మెల్యేగా కూడా డిస్ క్వాలిఫై చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాసినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యేగా కూడా తన రాజీనామా లేఖను స్పీకర్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారుబీజేపీ అధ్యక్ష పదవి రాకపోవడంతో రాజాసింగ్ తీవ్ర అసంతృప్తితో రాజీనామా చేస్తూ.. సంచలన ఆరోపణలు చేశారు. చాలా రోజుల తర్వాత బీజేపీ కార్యాలయానికి వెళ్లిన రాజాసింగ్.. రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలిపారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నానని.. కానీ తన మద్దతుదారుల్ని బెదిరించారని.. నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఎంతో పోరాడామని.. కానీ పార్టీ అధికారంలోకి రాకూడదనే ఎక్కువ మంది కోరుకుంటున్నారని రాజాసింగ్ సంచలన ఆరోపనలు చేశారు. కొత్తగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రాంచందర్ రావుకు రాజాసింగ్ సవాల్ విసిరారు. ఫాతిమా కాలేజీ కూల్చివేతపై పోరాడి.. ఆయన డమ్మీ కాదని నిరూపించుకోవాలని రాజాసింగ్ అన్నారుకరుడు గట్టిన హిందువుగా పేరుగాంచిన రాజాసింగ్.. చాలాసార్లు గోవధకు తీసుకెళ్తున్న మూగజీవాలకు సంబంధించిన వాహనాలను అడ్డుకున్నారు. వ్యాన్లు, లారీల్లో తరలిస్తున్న గోవులను.. తన మద్దతుదారులతో అడ్డగించి.. వాటిని కబేళాలకు తరలించకుండా ఆపడంలో చాలాసార్లు సఫలం అయ్యారు. అంతేకాకుండా ఏటా హనుమాన్ శోభాయాత్రను సొంతంగా నిర్వహించి.. తన హిందుత్వాన్ని చాటుకుంటూ ఉన్నారు రాజాసింగ్.హిందుత్వం కోసం రాజాసింగ్ చేసే పోరాటాలకు బీజేపీలోనే కాకుండా.. ఇతర పార్టీలు, సాధారణ హిందువుల్లోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. అలాంటి ఖట్టర్ హిందువును పార్టీ నుంచి పంపించడం.. బీజేపీకి నష్టమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారుపార్టీకి గుడ్‌బై చెప్పిన రాజాసింగ్.. బీజేపీకి రాజీనామా చేసినందున ఎమ్మెల్యేగా కూడా కొనసాగనని చెప్పారు. కానీ ఇందులో ఒక మెలిక పెట్టారు. తన రాజీనామా లేఖను కిషన్ రెడ్డి.. స్పీకర్‌కు పంపించాలని చెప్పారు. అయితే పార్టీ మాత్రం.. రాజాసింగ్‌నే ఆ రాజీనామా లేఖను స్పీకర్‌కు పంపించాలని సూచించింది. ఇప్పుడు బీజేపీ హైకమాండ్.. రాజాసింగ్ రాజీనామాను ఆమోదించడంతో.. ఇక ఆయన ఏం చేయనున్నారు అనేది ఆసక్తికరంగా మారింది. ఆయన రాజీనామా లేఖను స్పీకర్‌కు పంపిస్తారా లేక ఎమ్మెల్యేగా కొనసాగుతారా అనే చర్చ జరుగుతోంది.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సీఎం కృషి

- ఇచ్చిన హామీ మేరకు బదిలీలు, ప్రమోషన్లు సాధించాం
- కౌన్సిలింగ్ విధానం, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టుల మంజూరి పీఆర్టీయూ ఘనత
- త్వరలోనే... చక్కటి పిఆర్సి సాధించబోతున్నాం
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**జయభేరి, వర్గల్, జూలై 11 :**
ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన శేరిపల్లి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కాయిత రమాదేవి ఉద్యోగ విరమణ అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ సాధించుకున్న ఘనత సంఘానికి దక్కుతుందని స్పష్టం చేశారు. చారిత్రాత్మక నిర్ణయాలతో పిఆర్టియు సంఘం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అనేక సమస్యలు పరిష్కరించుకుంటుండగా, దేశంలోనే మొట్టమొదటి సారిగా కౌన్సిలింగ్ విధానం, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల పోస్టుల మంజూరి సాధించి మొనగాడి సంఘంగా పేరు తీర్చుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 72 వేల మంది సభ్యులతో పటిష్ఠంగా ఉన్న పీఆర్టీయూ ఎలాంటి బేషజాలు, పట్టింపులకు పోకుండా ప్రభుత్వానికి ప్రాదినిత్యం చేస్తూ ఒక్కొక్కటిగా సాధిస్తున్నట్లు గుర్తు చేశారు. అయితే 30 శాతం పిఆర్సి సాధించగా, త్వరలోనే చక్కటి పిఆర్సి దక్కరున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా సంఘ బాధ్యులకు దృష్టికి తేవాలని కోరారు. మహిళ ఉపాధ్యాయుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చైల్డ్ కేర్ లీవులు సాధించగా, హెచ్ఆర్ఏ, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గజిటెడ్ హోదా, ఇంగ్లీష్, సైన్స్ పోస్టుల భర్తీ, 5 క్యాజువల్ లీవులు తదితర సాధించి ఉపాధ్యాయుల్లో భరోసా, ఆత్మవిశ్వాసం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా రాష్ట్ర సంఘ బాధ్యులు ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తుండగా, సంఘ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సంఘం బాగుంటేనే చక్కటి ఫలితాలు పొందుతారని తెలిపారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టి అభ్యర్థి మహేందర్ రెడ్డి ఓటమి తమను బాధించగా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు సంఘటితంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అయితే రాష్ట్రంలో ఎమ్మెల్సీల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టాలని అన్నారు. సమస్యలు పరిష్కరించే సత్తా పిఆర్టియుకు మాత్రమే ఉందనే భరోసాను ఉపాధ్యాయుల్లో కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమానికి మండల బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించగా, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుండు లక్ష్మణ్, దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, శశిధర శర్మ, రాష్ట్ర, మండలాల విద్యాధికారులు సునీత, ఉదయ భాస్కర్, జిల్లా సంఘ నేతలు నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, లక్కిరెడ్డి విజయ శుభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మొదటగా పదవీ విరమణ పొందుతున్న కాయిత రమాదేవిని పిఆర్టియుతోపాటు వివిధ సంఘాల నేతలు ఘనంగా సత్కరించారు.



# వ్యాస మహర్షి యోగ సంస్థ ఆధ్వర్యంలో సన్మానం

**జయభేరి, గజ్వేల్, జూలై 11 :**
గురుపూజోత్సవం సందర్భంగా సిద్దిపేటలో వ్యాస మహర్షి యోగ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవంలో వర్గల్ మండలానికి చెందిన ప్రాథమిక పాఠశాల చాంద్ ఖాన్ ముక్త ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్ కు సిద్దిపేట జాయింట్ కలెక్టర్ గరీమా అగర్వాల్ చేతుల మీదుగా వజ్ర పురస్కారాన్ని వ్యాసమహర్షి యోగ విద్యాలయం వారు అందించారు... ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేటకు రక్తదానంలో, నేత్రదానం సేవలలో బ్రాండ్ అంబాసిడర్ గా ఉండాలని మీలాగా ఇంకా చాలామంది యువకులను తయారు చేయాలని నేటి కాలంలో యువతలో రక్తదానం ఇతరులను పై అవగాహన కల్పించి వాళ్లను ఉన్మోకులను చేయాలని కోరడం జరిగింది. ప్రశాంత్ మాట్లాడుతూ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఇక ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని తెలుపారు. వజ్ర పురస్కారంతో పాటు యోగ వైశిష్ట పుస్తకము, ఆరోగ్య రహస్యాల పుస్తకాలు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాస మహర్షి యోగా సంస్థపకులు శ్రీనివాస్ రెడ్డి, తోట సతీష్, సిద్దిపేట జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.




# అత్యాశకు పోయి ఆర్థికంగా నష్టపోవద్దు

- పెట్టుబడి డబ్బు వారంలో రెట్టింపు అంటూ సోషల్ మీడియాలో ప్రముఖుల ఇంటర్యూలతో నకిలీ వీడియోస్.
- ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (AI) ద్వారా సృష్టించిన నకిలీ వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్, అప్రమత్తంగా ఉండండి.
- ప్రజా ఆదరణ రాజకీయ, సినీ, క్రీడాకారుల, ఉద్యోగ, కేంద్ర సర్వీసెస్ ప్రముఖ వ్యక్తుల యొక్క వీడియోలు సృష్టిస్తున్నారు.
- ఇది సైబర్ మోసగాళ్ళ పన్నాగం అని గుర్తించడండి
- కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా

**జయభేరి, సూర్యాపేట జిల్లా :**
ప్రస్తుత సమాజంలో సాంకేతికత బాగా అభివృద్ధి చెందినది, ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ తో కూడిన అత్యాధునిక మొబైల్స్ అందుబాటులో ఉంటున్నాయి, ప్రజల ఆశను, అవసరాలను, అవగాహన లోపాన్ని అవకాశంగా చేసుకుని కొత్త తరహాలో సైబర్ మోసగాళ్ళు ప్రజలను మోసం చేస్తూ డబ్బులు దోసెచేస్తున్నారు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ప్రముఖ వ్యక్తుల, ప్రజా ఆదరణ పొందిన వ్యక్తుల యొక్క నకిలీ వీడియోస్ సృష్టించి సైబర్ మోసగాళ్ళు ప్రజలను ఆర్థిక మోసాలకు గురి చేస్తున్నారు అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ గారు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సృష్టించిన నకిలీ వీడియోస్ సోషల్ మీడియాలో అనగా ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, పబ్లిక్ యాప్ ఇలా రకరకాల సోషల్ మీడియా యాప్ లనందు వైరల్ చేస్తున్నారు. ప్రజా ఆదరణ పొందిన రాజకీయ, సినీ ప్రముఖుల, క్రీడాకారుల, ఉన్నత స్థాయిలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగుల, కేంద్ర సర్వీస్ లో ఉన్న ఉద్యోగుల, ప్రముఖ సంస్థల చైర్మెన్ ల, సామాజిక సేవలో ఉన్న వ్యక్తుల యొక్క వీడియోలను సృష్టించి ప్రభుత్వ పతకాలు, మ్యుచువల్ ఫండ్స్, బ్యాంకింగ్ రంగాలు, ఫిక్షుడ్ డిపాజిట్, ఆన్లైన్ ట్రేడింగ్, షేర్స్ కొనడం మొదలగు వాటిలో డబ్బులు పెట్టుబడి పెట్టగా వారం రోజుల్లో అవి రెట్టింపు అవుతాయి, మంచి లాభం వస్తాయి అని మీరు పెట్టుబడులు పెట్టి లాభాలు పొందండి అని వీడియోలు సృష్టించబడుతున్నాయి. వీటిని చూసిన చాలామంది అమాయక ప్రజలు అత్యాశకు పోయి పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు అని ఎస్పీ గారు తెలిపారు. ఇలాంటి వీడియోలు నుండి ప్రజలు అప్రమత్తంగా ఉంది ఎవరు ఆర్థిక మోసాలకు గురి కావొద్దు అని కోరారు.

# ఆర్వీఎంలో ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ ఉచితం

- నిరుపేద రోగికి ఉచితంగా అరుదైన అయోటిక్ శస్త్ర చికిత్స
- 10 గంటల పాటు శ్రమించిన ఆసుపత్రి వైద్యులు




**జయభేరి, ములుగు, జూలై 11 :**
సిద్దిపేట జిల్లా లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో బుధవారం నిష్ణాతులైన వైద్య బృందం నిర్వహించిన అరుదైన అయోటిక్ శస్త్ర చికిత్స విజయవంతమైంది. మహబూబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, పోగులపల్లి గ్రామానికి చెందిన బోనగిరి యాకయ్య(52) దీర్ఘకాలంగా చిన్నప్రేగు, కిడ్నీలు, రెండు కాళ్లకు గుండె నుండి వచ్చే రక్త నాళాలు బిగుసుకొని రక్తప్రసరణ నిలిచిపోయింది. ఈ క్రమంలో రోగి యాకయ్య వివిధ ప్రాంతాలలోని ప్రముఖ ఆసుపత్రులు, వైద్యులను సంప్రదించినప్పటికీ ఫలితం లేకపోగా, చివరకు ఆర్వీఎం ఆసుపత్రి వైద్యులను ఆశ్రయించాడు. దీంతో వైద్యులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించగా, ఆసుపత్రి యాజమాన్యం అధునాతన వైద్యాన్ని అందించింది. ఈ క్రమంలో ఆసుపత్రి వైద్యులు 10 గంటల పాటు శ్రమించి అరుదైన అయోటిక్ శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్ర చికిత్సలో ప్రముఖ వైద్యులు డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ భరధ్వాజ్, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ విజయ్ మోహన్, డాక్టర్ కిషోర్ ల బృందం పాల్గొనగా, వారి కృషితో రోగి యాకయ్య ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. ముఖ్యంగా రోగి యాకయ్య కుటుంబం పేదరికం అనుభవిస్తుండడంతో నయా పైసా తీసుకోకుండా ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహించడం పట్ల రోగి కుటుంబ సభ్యులు ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనుభవజ్ఞులైన పలువురు వైద్య నిపుణులు ఈ శస్త్ర చికిత్సలో పాల్గొన్నట్లు ఆర్వీయం ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ గోపీకృష్ణ, సీఈవో దేవరకొండ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో రోగికి ఎలాంటి ఖర్చు లేకుండా, నయా పైసా తీసుకోకుండా ఉచితంగా ఆపరేషన్ నిర్వహించినట్లు స్పష్టం చేశారు.

# ఆషాఢ మాసం పూజలకు వాసవి మాత ఆలయం ముస్తాబు

- శాకాంబరి మాతగా వాసవి మాత అలంకరణ
- కూరగాయలతో వాసవి మాత ఆలయం ముస్తాబు



**జయభేరి, గజ్వేల్, జూలై 12 :**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆషాఢ మాసం పూజలు, అమ్మవారికి శాకాంబరీ అలంకరణ గోరింటాకు సమర్పణ కార్యక్రమాలకు ఆలయం ముస్తాబయింది శనివారం ఆర్యవైశ్య నాయకులతో కలిసి నాచారం దేవస్థానం డైరెక్టర్ ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, గంగిశెట్టి వెంకటేశం మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆషాఢమాసం వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజల లో భాగంగా ఆదివారం రోజున ఉదయం నుండి ఆలయంలో విశేష పూజలు, సామూహిక వాసవి పారాయణం, భగవద్గీత పరాయణం, వాసవి మాతకు శాకాంబరీ మాతగా అలంకరణ గోరింటాకు సమర్పణ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కుటుంబ సభ్యులతో కలిసి అందరూ పాల్గొని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి కరుణ కటాక్షాలు పొందాలని అన్నారు.

# స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా

- బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు
- కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేరలేదు
- బిసి ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు
- ఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది
- ఏం ఒరగ పెట్టారని పాలాభిషేకాలు
- మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్




**జయభేరి, దేవరకొండ :**
తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమా రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే బీసీ రిజర్వేషన్ అమలవుతుందని రేవంత్ రెడ్డి కి కూడా తెలుసని, అయినారాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యమన్నారు. తెలంగాణలో ఇప్పటికే 56 శాతం రిజర్వేషన్లు అమలులో వుంది. బీసీ డిక్లరేషన్ సభలో బిజెపి గానీ కేంద్ర ప్రభుత్వం పేరు ఎత్తకుండా..సుప్రీం కోర్టు గోడలు బద్దలు కొట్టి అయినా బీసీ రిజర్వేషన్లు తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద నెట్టేస్తూ బీసీలను మోసం చేస్తుందన్నారు. తెలంగాణ బిసి ప్రజలు, బీసీ మేధావులు అన్నీ గమనిస్తున్నారు. బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఎంబిసిలకు మంత్రిత్వ శాఖ కేటాయిస్తామని, బిసిలలో ఉప కులాలకు రిజర్వేషన్లు ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ... ఇవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు కదా.. ఇది చేయలేని రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట నాటకం ఆడుతూ పాలాభిషేకాలు చేసుకోవడం ఎంతవరకు సబబమని విమర్శించారు. ఏం సాధించారని పాలాభిషేకాలు చేసుకుంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి రేవంత్ అమలుకు సాధ్యం కానీ విధంగా నడుచుకుంటూ బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వ్యాస పూర్ణిమ



**జయభేరి, తుర్కపల్లి, జూలై 12 :**
తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వ్యాస పూర్ణిమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురుపౌర్ణమి సందర్భంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన గురువులను, కళాకారులను, కులవృత్తి కళాకారులను, గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందని వాళ్ల సేవలు ఈ సమాజం ఎప్పటికీ అవసరమని అన్నారు .ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పోరెడ్డి మాధవి లత, సుంకరి శివమణి, పండితులు ప్రేమ్ కిషోర్ పాండే, అన్నోజు సిద్ధి రామచారి, వడ్రంగి కూరెళ్ల గురువాచారి ,దర్జీ ఆదిమూల వీరస్వామి, కార్వింగ్ తిప్పారం నాగేష్, స్వర్ణకారులు బ్రహ్మచారి, గాయకులు కళాశికం జగదీష్, కూరెళ్ళ సందీప్ చారి, డప్పు కళాకారులు ఎల్లయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోకొండ లక్ష్మీనారాయణ గౌడ్, ఆకుల రమేష్, చాంద్ పాషా, డొంకెన రాజు, జక్కుల వెంకటేష్ ,ఏడుముల ఆంజనేయులు, బినారం కనకయ్య, చిలుకూరు రమేష్, పాముల రామచంద్రం, గోర్ల రామచంద్రం, మేకల పాండు, తాడికొండ నరసింహులు, పాల్గొన్నారు.

# కోల్‌కతాలో ఐఐఎం విద్యార్థినిపై అత్యాచారం

**జయభేరి, కోల్‌కతా, జూలై 12:**
పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. రోజుకో ఘటన వెలుగులోకి వస్తుంది. కోల్‌కతాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంట్ చదువుతున్న విద్యార్థినిపై మరో విద్యార్థి అత్యాచారం చేశాడు. ఓ విద్యార్థిని మానసికంగా కృంగిపోవడంతో ఆమె స్నేహితుడు కౌన్సిలింగ్ ఇస్తానని రమ్మని కబురు పంపాడు. విద్యార్థిని బాయ్స్ హాస్టల్‌కు వెళ్లిన తరువాత మత్తు మందు కలిపిన కూల్ డ్రింక్ ఆమెకు స్నేహితుడు ఇచ్చాడు. ఆమె స్పృహ కోల్పోయిన తరువాత ఆమెపై అతడు అత్యాచారం చేశారు. ఆమెకు స్పృహ వచ్చిన తరువాత తనపై అఘాయిత్యం జరిగిందని తెలుసుకొని అతడిని ప్రశ్నించింది. ఈ విషయం బయట చెబితే చంపేస్తానని బెదిరించాడు. వెంటనే ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌కు రాజ్యాంగ సవరణ అవసరం లేదు

**జయభేరి, న్యూ ఢిల్లీ జూలై 12:**
లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం లేదని మాజీ కేంద్రమంత్రి, సీనియర్ న్యాయవాది ఈఎంఎస్ నాచియప్పన్ పార్లమెంటరీ కమిటీకి తెలిపారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలో మార్పు తెస్తే సరిపోతుందని పేర్కొన్నారు. నాచియప్పన్ మాజీ కాంగ్రెస్ ఎంపీ కాగా.. ఆయన స్టాండింగ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్నారు. ఆయన గతంలో కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని సిఫార్సు చేశారు. ఇప్పుడు ఆయన 'ఒకే దేశంఒకే ఎన్నిక' బిల్లును పరిశీలిస్తున్న కమిటీ.. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ప్రస్తుత పదవీకాలంలోనే అమలు చేయాలని కోరారు.
బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నేతృత్వంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఎదుట ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏకకాల ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించే రాజ్యాంగ సవరణ బిల్లులోని కొన్ని నిబంధనలపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. రాజ్యాంగంలో ఎక్కడా ఏకకాలంలో, దశలవారీ ఎన్నికలపై ప్రస్తావించలేదని, కాబట్టి దాన్ని సవరించాల్సిన అవసరం లేదని కమిటీకి తెలిపారు. రాజ్యాంగం ఎన్నికలకు సంబంధించిన అన్ని బాధ్యతలను ఎన్నికల కమిషన్‌కు అప్పగించిందని.. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 14, 15లను సవరించడం ద్వారా ప్రస్తుతం చేస్తున్నట్లుగానే అసెంబ్లీ రద్దుకు ఆరు నెలల ముందు ఎన్నికలను ప్రకటించడమే కాకుండా, రద్దు తర్వాత కొన్ని నెలల తర్వాత ఎన్నికలు నిర్వహించే అధికారం ఎన్నికల కమిషన్‌కు కల్పించవచ్చని ఆయన సూచించారు. ఇది అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల తేదీలను కలిపి ఉంచడానికి వీలు కల్పిస్తుందన్నారు.
లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం సాధ్యం కాదని, అయితే ఈ ప్రక్రియను కొన్ని క్రమంగా సాధించవచ్చన్నారు. బీజేపీ, మిత్రపక్షాలు దాదాపు మూడింట రెండువంతుల రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాయని సీనియర్ న్యాయవాది తెలిపారు. లోక్‌సభతో పాటు రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించడానికి ఈ కూటమి అంగీకరిస్తే.. ఇది కీలకమైన ముందడుగు కావొచ్చన్నారు.

# బీసీలకు చారిత్రాత్మక 42% రిజర్వేషన్లకు మద్దతుగా పాలాభిషేకం

**జయభేరి, ఉప్పల్ :**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సెంటర్ లో ఘనంగా పాలాభిషేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, భారతదేశ భవిష్యత్ నాయకుడు రాహుల్ గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం జరిపారు. కాంగ్రెస్ నేత హెచ్.ఆర్. మోహన్ మాట్లాడుతూ.. "బీసీలకు 42% రిజర్వేషన్లు కేవలం ఓ గణాంకం కాదు. ఇది సామాజిక, రాజకీయ జీవితంలో బీసీల స్థానాన్ని గుర్తించిన న్యాయబద్ధ నిర్ణయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం అనేది ఈ కాలపు ఆదర్శ నాయకత్వానికి ప్రతీక అని అన్నారు. ఆయన తీరు దార్శనికత, సామాజిక స్పృహ, బలమైన రాజనీతిక చైతన్యం కలగలిసిన నాయకత్వం. తీసుకుంటున్న ప్రతి నిర్ణయం డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అక్షరసత్యంగా అనుగుణంగా ఉందని కొనియాడారు.



## గంధ మల్ల రిజర్వాయర్ సర్వే పనులు ప్రారంభం

జయభేరి, తుర్కపల్లి, జూలై 12 :

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో రిజర్వాయర్ సర్వే పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వే పనులను తహసిల్దార్ దేశ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్కు కావలసిన 1000 ఎకరాలకు ఒక్క ఎకరానికి 24 లక్షల 50 వేల రూపాయల పరిహారాన్ని రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ ప్రాజెక్టు నిర్మాణం కోసం సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి



జయభేరి, తుర్కపల్లి, జూలై 12 :

ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో ఎన్. శోభారాణి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని నర్సరీని ,ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించారు. అనంతరం ఫ్రైడే డ్రై డే సందర్భంగా ములకలపల్లి గ్రామాన్ని సందర్శించి ఎస్టీ గురుకుల పాఠశాలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



జయభేరి, తుర్కపల్లి, జూలై 12 :

తుర్కపల్లి మండలం గుజ్జవాని కుంట తండా గ్రామపంచాయతీ లో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణా స్థలాన్ని, సెగ్రిగేషన్ షెడ్డు నిర్మాణ స్థలాన్ని జిల్లా పంచాయతీ అధికారి సునంద పరిశీలించారు. అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలించారు. డ్రైడే ఫ్రైడే సందర్భంగా గుజ్జవాని కుంట తండావాసులకు ఇంటి ఆవరణలోని పాత టైర్లలో పాత గోళాలలో నీళ్లు నిలువ కుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు శైలజ, రామచందర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలి



జయభేరి, తుర్కపల్లి, జూలై 12 :

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకుంటే లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలన్నారు. స్లాబ్ దశ పూర్తయిన వారికి మిగిలి ఉన్న పనులు కూడా పూర్తి చేసుకుంటే వెంటనే డబ్బులు పడతాయని తదుపరి త్వరగా గృహప్రవేశం చేసుకోవచ్చన్నారు. గ్రామంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా సరఫరా చేయాలని తాసిల్దారును ఆదేశించారు. గ్రామంలో మేస్త్రీలు లబ్ధిదారుల నుండి ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేయకుండా కమిటీ నిర్ణయించిన రేటు తీసుకొని ఇంటి నిర్మాణ పనులు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ ఇండ్ల ఏఈలు రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి ఎప్పటికప్పుడు వెంటనే ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఫోర్ సిటీటూ అమరావతి.. కొత్త జాతీయ రహదారి...

జయభేరి, హైదరాబాద్,జూలై 12:



తెలంగాణ నుంచి ఎగుమతులు, దిగుమతులు సులభతరం చేసేందుకు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంటోంది. అందులో భాగంగా హైదరాబాద్ ఫోర్‌త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ శివారులో డ్రైపోర్టు నిర్మాణం, అక్కడి నుండి మచిలీపట్నం పోర్టుకు రైలు మార్గం నిర్మించాలని ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టులు రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్యం, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని తెలంగాణ అధికారులు ఏపీకి వివరించారు. వీటికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగా.. ఏపీ స్పందన కోసం తెలంగాణ ఎదురుచూస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా ఆధారిత అభివృద్ధి దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఎగుమతులు, దిగుమతులను సులభతరం చేయడానికి కొత్త ఎక్స్‌ప్రెస్ హైవే, డ్రైపోర్ట్‌పోర్ట్ రైలు మార్గాల నిర్మాణాన్ని ప్రతిపాదిస్తోంది. ఈ ప్రతిపాదనలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడంతో పాటు, ఏపీతో మెరుగైన అనుసంధానానికి మార్గం సుగమం చేయనున్నాయి. హైదరాబాద్ సమీపంలోని ఫోర్‌త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవల కేంద్ర హోంశాఖ నిర్వహించిన ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై జరిగిన సమావేశంలో ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి గ్రీన్‌సిగ్నల్ లభించింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర ఉపరితల రవాణాశాఖకు సూచించింది.ప్రస్తుతం హైదరాబాద్‌విజయవాడ మధ్య 65వ నంబరు జాతీయ రహదారి ఉంది. అయితే, కొత్త ఎక్స్‌ప్రెస్ హైవేను హైదరాబాద్ నుంచి కాకుండా హైదరాబాద్‌కు భవిష్యత్ నగరంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్న ఫోర్‌త్‌సిటీ నుంచి నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆలోచనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్‌అండ్‌బీ స్పెషల్ సీఎస్‌లతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చర్చించారు. అమరావతిఫోర్‌త్‌సిటీని కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే వస్తే ఇది విజయవాడహైదరాబాద్ ప్రస్తుత జాతీయ రహదారికి సమాంతర రోడ్డు అవుతుందని తెలంగాణ అధికారులు ఏపీ అధికారులకు వివరించారు. ప్రస్తుత జాతీయ రహదారికి అటూఇటూగా 10 కి.మీ. దూరంలో దీన్ని నిర్మిస్తే ప్రత్యేక బెల్‌ట్‌లా తయారవుతుందని చెప్పారు. మధ్యలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ ఎలైన్‌మెంట్‌పై ఆంధ్రప్రదేశ్ స్పందన కోసం తెలంగాణ సర్కార్ ఎదురుచూస్తోంది.తీరప్రాంతం లేకపోవడంతో ఓడరేవులు లేవు. దీంతో బియ్యం, చమురు, ఎరువులు, సిమెంటు వంటి వస్తువుల ఎగుమతులు, దిగుమతులకు వ్యయప్రయాసలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి, తెలంగాణ ప్రభుత్వం అమరావతి నుంచి వచ్చే ఎక్స్‌ప్రెస్ హైవేకు హైదరాబాద్ శివారులో ఏర్పాటుచేసే జంక్షన్ వద్ద డ్రైపోర్టు నిర్మించాలని భావిస్తోంది. ఈ డ్రైపోర్టు నుంచి మచిలీపట్నం నౌకాశ్రయం వరకు కొత్త రైలు మార్గం నిర్మించేలా కసరత్తు జరుగుతోంది. నౌకాశ్రయం తరహాలో డ్రైపోర్టులో కంటైనర్ యార్డులు, కార్గో నిర్వహణ వంటి కార్యకలాపాలు జరుగుతాయి. కొత్త ఎక్స్‌ప్రెస్ హైవేకి సమీపంలోనే డ్రైపోర్టుమచిలీపట్నం నూతన రైలు మార్గం ఉండేలా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.ఈ ప్రతిపాదనలు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వాణిజ్యాన్ని, రవాణాను మెరుగుపరచడమే కాకుండా, పారిశ్రామిక అభివృద్ధికి కూడా దోహదపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తే ఈ ప్రాజెక్టులు వేగవంతమయ్యే ఛాన్స్ ఉంది.

## 70మంది కార్యకర్తలు బీజేపీలో చేరికలు

జయభేరి, దేవరకొండ :




ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ఆకార్షితులై దేవరకొండ మండలం ఉమ్మడి కొండ భీమనపల్లి గ్రామపంచాయతిలో కాంగ్రెస్, Brs పార్టీలనుండి 70మంది కార్యకర్తలుబీజేపీ దేవరకొండ మండల అధ్యక్షుల నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగినది. పార్టీలో చేరినవారిలో హన్మంతు, దేవుజి, సేవాలాల్, రమేష్, పాండు, సాయి, చిన్న విజయ్, జ్యోతి, లలిత, అరుణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసినా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ కుమార్ పార్టీలో చేరినవారికి పార్టీ కండువా కప్పి సాధారంగా అవ్వహానించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో భారతీయ జనతా పార్టీ రోజురోజుకి పుంజుకుంటుదని నరేంద్ర మోడీ గారి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటిఇంటికి చేరావేయాలని రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని ప్రతి గ్రామా పంచాయతీ లో కాషాయపు జండా ఎగారావేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బీజేపీ SC మోర్చా రాష్ట్రా ఉపాధక్షులు అంకూరి నర్సింహా, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నేనావత్ వినోద్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమోని రాములు, నల్గొండ జిల్లా బీజేపీ ఉపాధక్షులు వనం నరేందర్ రెడ్డి, నల్గొండ జిల్లా st మోర్చా ప్రధాన కార్యదర్శి నేనావత్ అంజి నాయక్, గుండాల అంజయ్య, జల్ద భాస్కర్, రెడ్డి శంకర్, వద్యా బిక్షపతి జాదవ్, దేవరకొండ మండల బీజేపీ ఉపాధక్షులు వద్యా రవీందర్, కొర్ర లచ్చిరాం నాయక్,నేనావత్ జైరాం నాయక్, శంకర్ నాయక్, పాత్లావత్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.



## బీసీలను ఏ గ్రూపు లోకి మార్చాలని వినతి పత్రం అందజేతా..

- సీఎంకు రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కాశ బోయిన శేఖర్ ముదిరాజ్

జయభేరి, గజ్వేల్, జూలై 12 :

బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వకి మెదక్ ఎంపీ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా ఎన్ఎంఆర్ సోషల్ మీడియా ఇంచార్జి కాశబోయిన శేఖర్ ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పినటువంటి ముదిరాజులను BcD నుండి BcA లోకి చేర్చాలని వినతి పత్రాన్ని నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యం లో సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమం లో NMR సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, ఉప్పరవేణి రంజిత్ ముదిరాజ్ , సంధ్యపేట అశోక్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

- నిరుపేదల ఆదివాసుల కోసం కోటిన్నర రూపాయలతో వైద్యశాల, టెలిగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది
- మానవత్వాన్ని చాటుకున్న జిల్లా అధికారులు

జయభేరి, చర్ల, జులై 11 :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పూసకుప్పలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఏఎస్పీ విక్రాంత్ కుమార్ ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు పర్యటించారు గ్రామంలో నిరుపేదలైన ఆదివాసుల కోసం కోటిన్నర రూపాయల వ్యయంతో సంచార వైద్యశాల, టెలిగ్రామ్ ఆరోగ్య కేంద్రంను ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభిచిన అనంతరం హాస్పిటల్ లోని పలు వార్డులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఎఎస్పి విక్రమ్ కుమార్ అధికారులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అత్యవసర సమయంలో మెరుగైన వైద్యం కోసం ఆదివాసీలకు అందుబాటులో ఉండే విధంగా నూతన అంబులెన్స్ జండా ఊపి ప్రారంభించిన అధికారులు అనంతరం ఆరోగ్య కేంద్రం చుట్టూ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఒకప్పుడు అటవీ గ్రామాల్లో వైద్య సదుపాయాలు లేక చాలామంది మరణించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అటువంటి సందర్భాలు మరల పునరావతం కాకుండా ఉండటం కోసమే వైద్యశాలను ఏర్పాటు చేశామని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, మండల రెవెన్యూ అధికారులు, వైద్య సిబ్బంది అటవీ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బాలు



జయభేరి, తుర్కపల్లి, జూలై 12 :

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన గడ్డమీద శ్రీకాంత్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి బాలు యాదవ్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి ,డాక్టర్ బాలయ్య ,ప్రవీణ్, ఐలేష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సోక్కుల మోహన్ రెడ్డి

జయభేరి, తుర్కపల్లి, జూలై 12 :



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పుట్ట ఐలయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పుట్ట కృష్ణ ,పుట్ట మల్లేష్ ,పుట్ట ఆంజనేయులు ,జర్నలిస్టులు పెండెం రవి, ఆరే నరసింహులు, ఇంద్రయ్య పాల్గొన్నారు.

# ఆదివారం.. మద్యం, మాంసం బంద్

- సూర్యభగవానుడికి అంకితం అంటున్న గ్రామస్తులు

**జయభేరి, కరీంనగర్, జూలై 12:**




ఆదివారం అంటే చాలు.. కచ్చితంగా ఆరోజు ఇంట్లో ముక్క ఉండాల్సిందే. ఇక సండేను ఫన్ డేగా జరుపుకోవాలంటే ముక్కతోపాటు చుక్క కూడా కావాల్సిందే. అందుకే ఆదివారం వచ్చిందంటే చాలు.. పల్లె, పట్నం అని తేడా లేకుండా మాంసం, మద్యం లేకుండా పూట గడవదు అంటే అతిశయోక్తి ఏమీ కాదు. వారంలో ఎన్నిసార్లు మాంసం వండుకున్నా, మద్యం సేవించినా.. ఆదివారం రోజున మాత్రం తప్పనిసరిగా ఉండాల్సిందే. మాంసం, మద్యం ప్రియులకు ఈ రెండు లేనిదే వారికి ఆదివారం పరిసమాప్తం కాదు అనేది ఒప్పుకోవాల్సిందే. ఇంట్లో కాకపోయినా.. బయటి నుంచైనా తెచ్చుకుని తినాల్సిందే, తాగాల్సిందే. ఇక వెజ్ ప్రియులు కూడా తమకు ఇష్టమైన వంటకాలను ఆదివారం రోజున చేసుకుని.. హ్యాపీగా ఉంటారు. మరీ ముఖ్యంగా ఆంధ్రాతో పోల్చితే.. ఇది తెలంగాణలో మరింత ఎక్కువగానే ఉంటుంది. తెలంగాణ అంటేనే మటన్ ప్రియులు ఎక్కువగా ఉంటారు. ఊర్లల్లో అయితే ఆదివారం రోజున ఓ మేకను కోసి.. మాంసాన్ని పంచుకుని తింటారు. కానీ.. ఒక్క గ్రామం మాత్రం వీటన్నింటికీ దూరంగా ఉంటోంది.అది కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలం గర్షకుర్తి గ్రామం . అక్కడ అన్నీ సాధారణంగానే ఉన్నా.. ఆదివారం వచ్చిందంటే చాలు.. మిగిలిన గ్రామాల కంటే భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే.. ఎక్కడైనా ఆదివారం వచ్చిందంటే.. పిల్లలకు స్కూళ్లు, కాలేజీలకు సెలవు ఉంటుంది. ఉద్యోగులు, బిజినెస్ చేసేవాళ్లు కూడా ఇళ్లల్లోనే ఉంటారు. చాలా కొద్దిమంది మాత్రమే.. తమ పనుల్లో ఉంటారు. మిగిలిన వారంతా ఆరోజు తమ పనులకు సెలవు పెట్టి ఇంట్లో ఉంటారు. ఇక ఆ రోజు.. మాంసం తెచ్చుకుని.. కుటుంబ సభ్యులు అంతా కలిసి భోజనం చేసి సంతోషంగా గడుపుతారు. కానీ గర్షకుర్తి గ్రామంలో మాత్రం ఇలాంటివేవీ ఉండదు. ఆదివారం అంటే గర్షకుర్తి గ్రామ ప్రజలకు.. ఒక పవిత్రమైన రోజు. ఆరోజున గర్షకుర్తి గ్రామంలో ఎవరు కూడా మద్యం తాగడం గానీ, మాంసం తినడం లాంటివి గానీ చేయరు. ఆరోజున మాంసం, మద్యానికి దూరంగా ఉంటారు.అయితే ఇందుకు ఒక ప్రధాన కారణం ఉంది. ప్రవచనకర్త భూపతి శ్రీనివాస్.. ఈ ఏడాది మార్చి 2వ తేదీ నుంచి గర్షకుర్తి గ్రామంలో మహాభారతం, రామాయణంపై ప్రవచనాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా అసలు మన పురాణాల్లో ఆదివారం రోజుకు ఉన్న ప్రాముఖ్యత, విశిష్ఠతను గర్షకుర్తి గ్రామ ప్రజలకు పూర్తిగా అర్థమయ్యేలా వివరించారు. ఆదివారం అనేది.. ఆదిదేవుడు సూర్య భగవానుడి రోజు అని ఆరోజు మద్యం తాగరాదని.. మాంసం తినవద్దని వారికి బోధించారు. భూపతి శ్రీనివాస్ ప్రవచనాలతో..గర్షకుర్తి గ్రామస్తులు సమావేశం ఏర్పాటు చేసుకుని.. ఒక గొప్ప మార్పుకు తెరలేపారు. ఇక నుంచి ఆదివారం రోజున గర్షకుర్తి గ్రామంలోని ఏ ఇంట్లో కూడా మద్యం సేవించడం గానీ, మాంసం వండటం, తినడం లాంటివి చేయకూడదని తీర్మానం చేసుకున్నారు.ఇక ఇదే విషయాన్ని గ్రామంలోని ప్రతీ ఇంటికీ వెళ్లి వివరించారు.

ఇక ఆదివారం రోజున గ్రామస్తులు ఎవరూ.. మద్యం తాగడం, మాంసం తినడంపై నిషేధం విధిస్తున్నట్లుగా.. గ్రామంలోని కూడళ్లలో ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో అప్పటినుంచి గర్షకుర్తి గ్రామంలో ఆదివారం వచ్చిందంటే చాలు.. చిన్నా, పెద్ద, ముసలి, ముతక అందరూ మాంసం, మద్యానికి దూరంగా ఉంటున్నారు. ఈ నియమాన్ని గ్రామస్తులంతా తప్పకుండా పాటించాలని.. గ్రామ పెద్దలు గట్టిగా హెచ్చరికలు చేశారు. అయితే ఈ విషయం తెలుసుకుని.. చుట్టుపక్కల గ్రామాలు కూడా.. ఈ దిశగా నిర్ణయం తీసుకోవాలని చర్చించుకుంటున్నట్లు.. గర్షకుర్తి గ్రామస్తులు వెల్లడించారు.ఈ ఏడాది ఉగాది సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన పంచాంగం శ్రవణంలో పండితులు బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి.. ఆదివారం రోజున మాంసం, మద్యం ముట్టుకోకూడదని చెప్పారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆదివారం వచ్చిందని.. రాజు సూర్యుడు అయ్యాడని పేర్కొన్నారు. సూర్యుడు బాగుండాలంటే.. ఆదివారం రోజున తెలంగాణలో సుక్కా ముక్కా ముట్టుకోవద్దని సూచించారు. అలా చేస్తే రాజ్యం బ్రహ్మాండంగా ఉంటుందని తెలిపారు.

ఆదివారం రోజున మాంసం, మద్యానికి దూరంగా ఉంటే అధికారులు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఆరోగ్యం, రాష్ట్రం బాగుంటుందని వెల్లడించారు. భగవంతుడు అనుగ్రహిస్తాడని.. ఇది శాస్త్రంలో చెప్పిన మాట అని వివరించారు. ఆదివారం రోజున మాంసాహారాలు మానేసి.. సూర్యుడిని పూజించే వారు అత్యంత శక్తివంతులు అవుతారని సంతోష్ కుమార్ శాస్త్రి తెలిపారు.ఆదివారం రోజున మద్యం, మాంసం ముట్టకూడదని హిందూ సంప్రదాయంలో ఉంది. కేవలం ఆచారాల ప్రకారమే కాకుండా.. వీటికి మరిన్ని ఇతర కారణాలు కూడా ఉన్నాయి. ఆదివారం రోజున మాంసాహారం, మద్యం సేవించడం మంచిది కాదని ధర్మశాస్త్రాలు, పురాణాల్లో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఒక శ్లోకం కూడా ఉంది.మద్యం సేవించడం, మాంసం తినడం, స్త్రీతో సాంగత్యం, క్షవరం చేసుకోవడం, తలకు నూనె పెట్టుకోవడం వంటివి ఆదివారం నాడు చేసేవారు ఏడు జన్మల పాటు రోగులుగా, దరిద్రులుగా పుడతారు. అదేవిధంగా ఆదివారం రోజున వీటన్నింటికీ దూరం పెట్టిన వారికి వ్యాధులు, దుఃఖం, దరిద్రం ఉండవు. వారు సూర్యలోకాన్ని చేరుకుంటారుహిందూ ఆచారాల ప్రకారం.. ఆదివారం సూర్య భగవానుడికి అంకితం చేయబడింది. శక్తికి, ఆరోగ్యానికి, తేజస్సుకి ప్రతీకగా సూర్యుడిని హిందువులు కొలుస్తారు. ఆదివారం రోజున సూర్య నమస్కారాలు చేయడం, సూర్యుడిని పూజించడం వల్ల మంచి ఆరోగ్యం, శ్రేయస్సు కలుగుతాయని హిందువులు విశ్వసిస్తారు. గ్రహాలకు అధిపతి సూర్యుడు కాబట్టి.. ఆయన అనుగ్రహం పొందడానికి ఆదివారం రోజున కొన్ని నియమాలు పాటించడం మంచిదని చెబుతారు.మాంసాహారం తినడం వల్ల మనిషి శరీరంలో వేడి పెరుగుతుందని.. అయితే అది ఆరోగ్యానికి అంత మంచిది కాదని కొన్ని సంప్రదాయాల్లో పేర్కొన్నారు. సూర్యుని శక్తిని స్వీకరించే ఆదివారం రోజున శరీరాన్ని తేలికగా, స్వచ్ఛంగా ఉంచుకోవడం ఉత్తమమని విశ్వసిస్తారు. సాధారణంగా శాఖాహారంతో పోల్చితే.. మాంసాహారం జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. ఇక ఆదివారం రోజున పని లేకుండా.. విశ్రాంతి తీసుకోవాల్సిన రోజు కాబట్టి.. ఆ రోజున లైట్ ఫుడ్ తీసుకోవడం మంచిదని ఆయుర్వేదం కూడా చెబుతోందిజ్యోతిష్య శాస్త్రం ప్రకారం కూడా ఆదివారం చాలా పవిత్రమైన రోజు. ఈ ఆదివారం రోజున పవిత్రమైన ఆహారం తీసుకోవడం వల్ల శరీరం శుద్ధిగా ఉండటమే కాకుండా.. మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. మద్యం, మాంసం వంటివి మనుషుల మనసును ప్రభావితం చేసి.. అశాంతికి దారితీస్తాయని భావిస్తారు.

భారతదేశాన్ని బ్రిటీష్ పాలకులు 200 ఏళ్ల పాటు పాలించిన సంగతి తెలిసిందే. బ్రిటీషర్లు ప్రవేశపెట్టిన కొన్ని ఆచారాలు ఇప్పటికీ మన దేశంలో కొనసాగుతూనే ఉన్నాయి. బ్రిటీషర్ల కాలంలో ఆదివారం సెలవు దినం కావడంతో అదే ఇప్పటికీ కొనసాగుతోంది. ఉద్యోగ సంస్కృతి పెరిగాక ఆదివారం రోజు మాంసం తెచ్చుకొని తినే అలవాటు మరింత పెరిగింది. అయితే బ్రిటిషర్ల పాలనకు ముందు మన దేశంలో పరిస్థితి ఇలా ఉండేది కాదని చెప్పొచ్చు.ఆదివారం రోజున మద్యం, మాంసానికి దూరంగా ఉండేది ఒక్క గర్షకుర్తి గ్రామమే కాదు.. మరి కొన్ని గ్రామాలు కూడా ఉన్నాయి. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోనూ ఆదివారం రోజున మాంసంతోపాటు మద్యం దుకాణాలు కూడా బంద్ చేస్తారు. ఆదిలాబాద్ జిల్లాలోని రాంపూర్ గ్రామంలోనూ ఆదివారం రోజున నో ఆల్కహాల్, నో నాన్ వెజిటేరియన్ డేగా పాటిస్తారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా ఎస్. కొత్తూరు గ్రామంలో వందల ఏళ్లుగా ఆదివారం రోజున మద్యం, మాంసం ముట్టుకోరు. ఆదివారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రీతికరమైన రోజుగా ఆ గ్రామ ప్రజలు భావిస్తారు. అదే విధంగా అనంతపురం జిల్లాలోని అడిగుప్ప గ్రామంలో 500 ఏళ్లుగా ఈ నియమాన్ని పాటిస్తున్నారు. దేవుడి దయ వల్ల తమ గ్రామం రక్షించబడిందని.. అందుకు కృతజ్ఞతగా ఆదివారం రోజున మాంసం, మద్యం సేవించడం మానేసినట్లు స్థానికులు చరిత్ర గురించి వివరిస్తున్నారు. నంద్యాల జిల్లాలోని పాణ్యం మండలం కొత్తూరు గ్రామంలోనూ ఆదివారం పూట మటన్, చికెన్ దుకాణాలు మూసి ఉంచుతారు. ఆదివారం రోజును అక్కడ వెజిటేరియన్ డేగా భావిస్తారు.



## కొనసాగుతున్న గంధ మల్ల రిజర్వాయర్ సర్వే పనులు

**జయభేరి, తుర్కపల్లి, జూలై 12 :**

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో శనివారం గంధ మల్ల రిజర్వాయర్ సర్వే పనులను నిర్వహించారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశనాయక్ ,ఆర్ ఐ జహంగీర్, డీజీ శైలేందర్, ఏ ఈ ఈ బికు ,సాయిరాం, చైతన్య, దివ్య, సర్వే శ్రీనివాస్, ఎస్ఐ తక్యుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం

- చలమల్ల. శ్రినయ్య ఉదారతకు కమిటీ కృతజ్ఞతలు



**జయభేరి, దేవరకొండ :**

తాటికొల్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులకు నశనివారం ఒక లక్ష పదకొండు వేల నూట పదకొండు రూపాయలు (రూ. 1,11,111) విరాళంగా అందింది. చలమల్ల.లక్ష్మయ్య కుమారుడు చలమల్ల. శ్రినయ్య ఈ ఉదార విరాళాన్ని శ్రీ ఆంజనేయస్వామి కమిటీ సభ్యులకు అందజేశారు. దేవాలయ పునర్నిర్మాణానికి శ్రినయ్య అందించిన ఈ ఆర్థిక సహాయం పట్ల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విరాళం పునర్నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయడానికి సహాయపడుతుందని కమిటీ పేర్కొంది. శ్రీ ఆంజనేయస్వామి వారి ఆశీస్సులు శ్రినయ్య కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## పెన్షనర్ భవనంలో జన్మదిన వేడుకలు




**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం దేవరకొండ యందు తాటిశెట్టి నరసింహ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి మాట్లాడుతూ ఉద్యోగులకు, పెన్షనర్సులకు ప్రభుత్వం హెల్త్ కార్డుపై కార్పొరేట్ వైద్యశాలలో సేవలు అందించాలని, మా వంతుగా 1%రూపాయలు అందజేయుటకు సమ్మతించామని అన్నారు.ప్రభుత్వం త్వరలో అమలు చేయాలని కోరినారు.అనంతరం కోశాధికారి పంగనూరు లింగయ్య జూన్ నెల ఆర్థిక నివేదిక ప్రవేశపెట్టి ఆమోదం పొందినారు.తరువాత సీనియర్ సభ్యులు వనం చంద్రమౌళి 75వ పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించడం జరిగినది. అనంతరం వారు హాజరైన కార్యవర్గం, కార్యవర్గ సభ్యులకు, సభ్యులకు భోజనాలు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, పడమటి శాంతకుమారి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దేశానికి చిన్న కుటుంబమే సౌభాగ్యం




**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం అయ్యిన పరవాడ ప్రాథిమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా చిన్న కుటుంబమే దేశానికి సౌభాగ్యం అంటూ వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ జయశ్రీ కరిష్మా మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సంతానం కోసం బిడ్డకు బిడ్డకు కనీసం మూడు సంవత్సరాల ఎడమ ఉండే విధంగా ప్రణాళిక వేసుకోవాలని బాల్యవివాహాలు చేసుకోవడం వలన అనారోగ్యకరమైన పిల్లలు జన్మిస్తారు. ఆడపిల్లలు యుక్త వయస్సు వచ్చిన తర్వాతే వివాహం చేసుకోవాలి. ప్రతి గర్భిణీ స్త్రీ మంచి పోషకహారం తీసుకోవడం వలన కాన్పు సమయంలో తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని దంపతులు అందరూ కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కలిగి ఉండాలని చిన్న కుటుంబమే దేశానికి సౌభాగ్యం అని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. హారిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.ఎస్. సాయిరాం. పీ.హెచ్.ఎన్ జానకిరామన్ హెల్త్ సూపర్వైజర్స్ ఎం.ఎస్. ప్రసాద్ కుమార్, పి. వి.రత్నం, స్టాఫ్ నర్స్ చైతన్య, ఫార్మాసిస్ట్ విజయ కుమారి ఎల్.టి.అన్నపూర్ణేశ్వరి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జార్జి రెడ్డి PDSU నల్గొండ జిల్లా అధ్యక్షునిగా కళాచారి ఎన్నిక

**జయభేరి, పీ ఏ పల్లి :**

ఉమ్మడి పీఏ మండలం భీమనపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి కళాచారి,మదారిగూడెం కి చెందిన కుందారపు రాకేష్ ని నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా నియమించినట్లు నల్గొండ కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కాలేజీలో జరిగిన జార్జి రెడ్డి PDSU నల్గొండ జిల్లా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర జార్జి రెడ్డి PDSU అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు, సుమంత్ తెలిపారు. సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ రాబోయే తరాలలో విద్యార్థులు భవిష్యత్తును వాళ్ళ హక్కులను కాపాడే విధంగా జార్జి రెడ్డి ఆశయాలతో రూపుదిద్దుకున్న విద్యార్థి సంఘం రాష్ట్రంలోని శక్తివంతమైన విద్యార్థి సంఘంగా మారనుందని,విద్యార్థుల సమస్యల పట్ల జార్జి రెడ్డి PDSU ముందు ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వాళ్ళు అన్నారు. ఈ కార్యక్రమంలో జార్జి రెడ్డి PDSU గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి అంజి, నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పుడు నాటే మొక్కలు రేపటి భావితరానికి ఫలాలను అందిస్తాయి

**జయభేరి, తుర్కపల్లి, జూలై 12 :**




ఇప్పుడు నాటే మొక్కలు రేపటి భావితరానికి ఫలాలు అందిస్తాయని జిల్లా నాబార్డ్ డీడీఎం రవీందర్ నాయక్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూర్ వాటర్ షెడ్ లో భాగంగా గోపాల్పూర్ గ్రామంలో నాబాడు సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డ్ ఏర్పడి 44 సంవత్సరాలు అయిన సందర్భంగా తల్లి పేరు మీద మనం ప్రతి ఒక్కరం ఒక మొక్క నాటి మన తల్లి మీద ఉన్న ప్రేమను మొక్కపై చూపించి పెంచాలని అన్నారు. వాటర్ షెడ్ లో పెంచిన మొక్కలు రేపటి భావితరానికి పనులను అందిస్తాయని అన్నారు రైతులందరూ అధిక లాభాలను పొంది సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. వాటర్ షెడ్డు పండ్ల వల్ల భూగర్భ జలాలను పెంచడమే కాకుండా భూమి కూత వ్యవసాయ ఉత్పత్తులను పెంచుటకు ఆధునిక పంటలను పండించుటకు మంచి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారి సంస్థ ప్రోగ్రాం మేనేజర్ మారపాక వెంకట్, మల్లేష్, చిన్న లక్ష్మాపూర్ వాటర్ షెడ్ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, భీమరి కుమార్, లలిత, నారం పెద్దలు, కొమరయ్య, నర్మదా, ఓజందర్, మోత్కుపల్లి నర్సింలు, రైతులు పాల్గొన్నారు.

## డ్రోన్ సహాయంతో ఓ పెన్ డ్రింకింగు రైడ్స్ నిర్వహించిన పోలీసులు

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**జయభేరి, విజయనగరం:**




విజయనగరం జిల్లా జామి పోలీసు స్టేషను పరిధిలోని భీమసింగి, పెద మానపురం పోలీసు స్టేషన్ లోని మానాపురం సంత శివారు ప్రాంతాల్లో జూలై 11న ఓపెన్ డ్రింకింగు చేస్తున్న వారిపై పోలీసులు డ్రోన్స్ సహాయంతో రైడ్స్ నిర్వహించి, ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్న 7గురిని అదుపులోకి తీసుకొని, వారిపై కేసులు నమోదు చేసారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై అకస్మికంగా దాడులు నిర్వహించేందుకు గత కొన్ని మాసాలుగా డ్రోన్స్ ను వినియోగిస్తున్నా మన్నారు. ఇందులో భాగంగా జూలై 11న సాయంత్రం జామి మండలం భీమసింగి శివార్లలోని లేఅవుట్ లోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై డ్రోన్స్తో నిఘా ఏర్పాటు చేసామన్నారు. డ్రోన్స్ ప్రయోగించి, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారిపై ఓపెన్ డ్రింకింగు కేసులను నమోదు చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా మానాపురం సంత వద్ద కూడా డ్రోన్స్ సహాయంతో ఓపెన్ డ్రింకింగ్ కు పాల్పడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని, వారిపై మూడు కేసులను నమోదు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.



## పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులుపై విచారణ చేపట్టండి

- ఎంపీడీఓకి వినతిపత్రం అందజేసిన పి.బోనంగి సర్పంచ్

జయభేరి, పరవాడ :

పరవాడ మండలం పి బోనంగీ పంచాయతీలో పంచాయతీ పాలకమండలి అనుమతులు లేకుండా చేపట్టుతున్న అభివృద్ధి పనులుపై విచారణ చెయ్యంచాలని శుక్రవారం పి భోనంగి సర్పంచ్ కల్పన రాజశేఖర్ మండల అభివృద్ధి అధికారిని కలిసి పంచాయతీలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమములు గురించి వివరించీ గ్రామములో మౌలిక వసతుల కల్పనలో భాగంగా పలు తీర్మానాలు చేసి కూడా పంచాయితీ అధికారులు అందుబాటులో లేక జాప్యం జరుగుతుందని మండల ఎంపీడీఓ బి రమేష్ నాయుడు దృష్టికి తీసుకొచ్చారు. పంచాయతీ పాలకమండలి అనుమతి లేకుండా పంచాయతీ రాజ్ యాక్ట్ ను తుంగలోకి తొక్కి గ్రామంలో రెవిన్యూ , విధ్యుత్ , పంచాయతీలో లాబీయింగ్ ద్వారా పనులు జరుగుతున్నాయని వాటిపై విచారణ చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఇలాంటి చర్యలు వలన గ్రామ ఆదాయానికి గండి పడుతుందని గ్రామ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడమని ఎంపీడీఓ కోరారు . దానికి వారు సానుకూలంగా స్పందించారు అని పి భోనంగి సర్పంచ్ తెలియజేసారు.

## ప్రణాళిక బద్ధంగా చదవడం నిత్యం పాటించాలి

- తెలంగాణ గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో వృత్తి మార్గదర్శన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పి పి మౌనిక



జయభేరి, దేవరకొండ :

తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో వృత్తి మార్గదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ ఎస్ పి పి.మౌనిక హాజరైనారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం హరిప్రియ ఎన్సిసి విద్యార్థినిలు సాదరంగా పుష్పగుచ్ఛంతో ఆహ్వానం పలికినారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి ప్రసంగంలో వృత్తిదిశా సూచనలు చేస్తూ తన జీవితంలో ఎలా యూపిపిఎస్ సి ఎగ్జామ్స్ సాధించారు.. విద్యార్థినీలుగా ఉన్నప్పుడు కష్టనష్టాలను ఎలాగూ చవిచూస్తారు.. వాటిని ఎలా ఎదుర్కొంటారు.. వివరిస్తూ ఒక స్ఫూర్తిదాయకంగా తన జీవితంలోని అనేక విషయాలను పంచుకుంటూ విద్యార్థులు ఏకాగ్రతను చదువులో పరీక్షల్లో ఉండే ఒత్తిడిలను అధిగమించడం, నిబద్ధత, ఆరోగ్యం పట్ల శ్రద్ధ, సమయపాలన, ప్రణాళిక బద్ధంగా చదవడం లాంటి అంశాలు నిత్యం పాటించాలని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఏ ఎస్పీ మొక్కను కళాశాల ఆవరణంలో నాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు చురుకుగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం హరి ప్రియ, వైస్ ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ లౌక్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## 15న ఇండియాకు టెస్లా..




జయభేరి, ముంబై, జూలై 12:

మొత్తానికి భారత్ లో ఎలాన్ మస్క్...అతని టెస్లా కంపెనీ అడుగుపెడుతోంది దీనికి సంబంధించి మొత్తం రంగం సిద్ధమైంది. ఈ జులై 15న భారత్‌లో ఫస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ లాంచ్ చేయబోతున్నట్లుగా టెస్లా ప్రకటించింది. దీనికి సంబంధించిన ఓ కొత్త పోస్టర్ ను కూడా లాంఛ్ చేసింది. ముంబై బీకేసీలో తన మొదటి షోరూమ్ ప్రారంభిస్తున్నట్లు ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ, ముంబాయ్ లలో తమ సంస్థలలో పనిచేసేందుకు లింక్డ్ ఇన్ వేదికగా టెస్లా నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ క్రమంలో తొలి షోరూమ్ ను ఈ నెల ముంబైలో ప్రారంభించబోతుంది. టెస్లా ఎంట్రీతో భారతీయ ఈవీ రంగం మరింత వేగవంతమవుతుందని నిపుణులు భావిస్తున్నారు.ముంబైలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కోసం టెస్లా 4,000 చదరపు అడుగుల రిటైల్ స్థలాన్ని లీజుకు తీసుకుంది. ముంబైలోని కుర్లా వెస్ట్ లో ఇది ఉంది. దీనిని కార్ల సర్వీస్ సెంటర్ కింద ఉపయోగించనున్నారు. పుణెలో ఇంజనీరింగ్ హబ్, బెంగళూరులో రిజిస్టర్డ్ కార్యాలయం, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) సమీపంలో తాత్కాలిక కార్యాలయంతో సహా ప్రస్తుతం భారతదేశంలో నాలుగు టెస్లా ఆఫీసులున్నాయి. షోరూం ప్రారంభానికి ముందు కంపెనీ దాదాపు 1 మిలియన్ డాలర్ల (రూ.8.58 కోట్లు) ఎలక్ట్రిక్ వాహనాలు, సంబంధిత వస్తువులను దిగుమతి చేసుకుంది. ఇందులో ప్రధానంగా చైనా, అమెరికాల నుండి దిగుమతి చేసుకున్న ఆరు కార్లలో మోడల్ వై కార్లు ఉన్నాయి. విదేశీ ఎలక్ట్రిక్ వాహనాలపై భారత్ సుమారు 70% దిగుమతి సుంకం విధిస్తున్నప్పటికీ టెస్లా ఈ వాహనాలను తీసుకువస్తోంది. వీటితో పాటూ త్వరలోనే టెస్లా ప్లాంట్ ఇండియా ఏర్పాటు చేసే దిశగా కంపెనీ యోచిస్తోంది.

# ఈసీకి తలనొప్పిగా బీహార్ రాజకీయాలు

జయభేరి, పాట్నా జూలై 12:




భారత రాజకీయ వ్యవస్థలో ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర సంస్థ. ప్రజాస్వామ్య ప్రక్రియలను నిర్వహించే కీలక బాధ్యతను కలిగి ఉంది. అయితే, ఇటీవలి కాలంలో ఈసీ పై విమర్శలు తీవ్రమవుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ గతంలో ఈసీపై పలు ఆరోపణలు చేశారు. తాజాగా సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, ఈసీ మోడీ పాలనను కాపాడే సంస్థగా దిగజారిందని ఆరోపించారు.

ఈ నేపథ్యంలో, ఈసీ పాత్ర, ఓటర్ల జాబితా నిర్వహణలో అవకతవకలు, స్వతంత్రతపై ఉత్పన్నమవుతున్న సందేహాలు వ్యక్తమవుతోంది.ఎన్నికల సంఘం భారత రాజ్యాంగం కింద స్వతంత్ర సంస్థగా రూపొందించబడింది. దాని ప్రధాన లక్ష్యం ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాతం, పారదర్శకతను నిర్ధారించడం. అయితే, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఎం.ఎ. బేబీ లాంటి రాజకీయ నాయకులు ఈసీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తున్నారు. ఈసీని హిట్లర్ శకంతో పోల్చడం ద్వారా, బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య హక్కులు క్రమంగా క్షీణిస్తున్నాయని సూచించారు. ఈ విమర్శలు ఈసీ నిర్ణయాలు, ముఖ్యంగా ఓటర్ల జాబితా నిర్వహణ, ఎన్నికల నియమావళి అమలు, ఫిర్యాదుల పరిష్కారంలో జవాబుదారీతనం లోపించిందనే ఆందోళనలను బలపరుస్తున్నాయి.ఓటర్ల జాబితా నిర్వహణ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన అంశం. ఎస్ఐఆర్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) వంటి కార్యక్రమాలు పేదలు, వెనుకబడిన వర్గాల ఓటింగ్ హక్కులను దెబ్బతీస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

ఓటర్ల జాబితా నుంచి నిర్దిష్ట వర్గాల పేర్లు తొలగించబడుతున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రక్రియలో పారదర్శకత లోపించడం వల్ల, ఈసీ నిష్పక్షతపై సందేహాలు తలెత్తుతున్నాయి. బీహార్ వంటి రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణలో అవకతవకలు జరిగాయని, ఇది నిర్దిష్ట రాజకీయ పార్టీలకు అనుకూలంగా పనిచేస్తోందని విమర్శలు వస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే, ఇది ప్రజాస్వామ్య ప్రక్రియకు తీవ్రమైన ఆటంకం కలిగిస్తుంది.ఈసీ స్వతంత్రతను నిరూపించుకోవడానికి, ఓటర్ల జాబితా నిర్వహణలో పారదర్శకతను పెంపొందించాలి. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో స్థానిక సంస్థలు, రాజకీయ పార్టీలతో సమన్వయం, సామాజిక కార్యకర్తల పర్యవేక్షణ అవసరం.

అలాగే, ఈసీ నిర్ణయాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం, ఫిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించడం వంటి చర్యలు విశ్వాసాన్ని పెంచుతాయి. అదే సమయంలో, రాజకీయ పార్టీలు ఈసీపై ఆరోపణలు చేస్తూ, వాటిని రుజువు చేసే ఆధారాలను సమర్పించాలి. ఆరోపణలు కేవలం రాజకీయ లబ్ధి కోసం ఉంటే, అవి సంస్థలపై విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఈసీ, రాజకీయ పార్టీలు, పౌర సమాజం కలిసి పనిచేస్తేనే ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయగలం.

## సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

జయభేరి, పరవాడ:



అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల ముత్యాలు ఆధ్వర్యంలో జరిగిన సూపరిపాలన, తొలి అడుగు ముత్యాలమ్మపాలెం పంచాయతీలో జోరుగా హుషారుగా సాగుతుంది ప్రస్తుత కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలతో డోర్ టూ డోర్ తిరిగి పథకాలపై ప్రజలకు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం రాష్ట్ర మత్స్యకార నేత టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల ముత్యాలు మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ప్రజల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడపగడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని చాటి చెప్పాలన్నారు. అత్యధిక కుటుంబాలకు మేలు చేకూర్చేలా తల్లికి వందనం కింద గతంలో ఒక్కరికే రూ.15 వేలు చెల్లిస్తే, ఇప్పుడు ఇద్దరికి మించి పిల్లలున్న వారందరికి రూ.30 నుంచి 60వేల వరకు తల్లి ఖాతాలో జమ చేసిన విషయానికి ప్రాధాన్యత వివరించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో చెత్తపన్ను రద్దు చేయడం, పేదల కోసం అన్నక్యాంటీన్లను ప్రారంభించడం, నెలవారీ పింఛన్ ను రూ. నాలుగు వేలకు పెంచడం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, మెగా డీఎస్సీ, ఒంటరి మహిళలకు పింఛన్లు, డ్వాక్రా సంఘాల్లో రుణ వితరణలో ప్రాధాన్యత వంటి అంశాలతో పాటు ఉచితగ్యాస్ పథకమే కాకుండా కొద్దిరోజుల వ్యవధిలోనే అన్నదాత సుఖీభవ కింద రైతులకు అండగా నిలవడం, ఆగస్టు నుంచి మహిళలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించేందుకు అడుగులు వేస్తున్నామని, రాష్ట్ర మత్స్యకార నేత చింతకాయల ముత్యాలు అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షులు కోవిరి ముత్యాలు, మత్స్యకార నాయకులు అర్జిల్లి అప్పారావు, స్కూల్ కమిటీ చైర్మన్ అర్జిల్లి కృష్ణ, టిడిపి నాయకులు, అర్జిల్లి అప్పలరాజు, తెలుగుదేశంపార్టీ నాయకులు , మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడం నా కర్తవ్యం

జయభేరి, తుర్కయాంజాల్ :



తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో 8 కోట్ల 46 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి. తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్న గూడ, కమ్మ గూడ, మన్నె గూడ, తుర్క యాంజాల్ వార్డులలో పలు అభివృద్ధి పనులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా



పాలన ఆరంభమైన నాటి నుండి గతంలో ఎన్నడూ లేనంతగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని అన్నారు. ప్రజలకు సేవ చేయడం తమ కర్తవ్యమని గుర్తు చేస్తూ, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ధృవీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి నిర్వహించాలి

- మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

జయభేరి, హయత్ నగర్ :

హయత్ నగర్ లో దీర్ఘకాలికంగా ఉన్నటువంటి కుమ్మరి కుంట పై రోడ్డు సమస్యను నేడు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డితోకలిసి పరిశీలించడం జరిగింది. ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ విశ్వనగరమని హైటెక్ సిటీని చూపుతూ అభివృద్ధి సాధించామని గొప్పలు చెబుతుందే తప్ప నగర శివారు ప్రాంతాల కాలనీల్లో కూడా మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. హైదరాబాద్ శివారులో కొత్తగా విస్తరించిన కాలనీల్లో గానీ, బస్తీలల్లో గానీ సమస్యలు చూస్తే గుండె తరుక్కుపోతుందన్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థ లేకపోవడంతో కాలనీల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వర్షాకాలంలో వరదలకు ఇళ్లు మునిగిపోతున్నాయి తప్ప వరదలను తరలించేందుకు సరైన స్ట్రామ్ వాటర్ డ్రైన్లు ఏర్పాటు చేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో హయత్ నగర్, మనసురాబాద్, నాగోల్ డివిజన్లల్లో సరైన డ్రైనేజీ, రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్ లేకపోవడంతో సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. నగర శివారు కాలనీలు, బస్తీల్లో కూడా మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని చెప్పారు. లక్షలాది మంది నివాసముంటున్న దాదాపు 30 కాలనీల ప్రజలు రాకపోకలు సాగిస్తున్న ప్రధాన రోడ్డులో కూడా కనీసం రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయలేదన్నార, హయత్ నగర్ కుమ్మరికుంట మధ్య ఉన్న 80 నుండి 100 పీట్ల ముఖ్యమైన రోడ్డును పునరుద్ధరించేందుకు దాదాపు రూ.6 కోట్లతో త్వరలోనే నిర్మాణ పనులు చేయిస్తానని హామీనిచ్చారు. హయత్ నగర్ డివిజన్లో కూడా ప్రధానమైన డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. నిర్మాణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం కామని, మంజూరు అనంతరం పనులు ప్రారంభిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగా రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, ఎల్. బి. నగర్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, స్థానిక నాయకులు, ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రేమను ఎందుకు వద్దనుకున్నాడు?

మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి జంటగా నటిస్తున్న ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'స్కై'. పృథ్వీ పెరిచర్ల స్వీయ దర్శకత్వంలో నాగిరెడ్డి గుంటక, శ్రీలక్ష్మీ గుంటక, మురళీ కృష్ణంరాజుతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలో ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా శనివారం ఈ సినిమా టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు.

మనీ ట్రాన్సాక్షన్‌లో జరిగిన మిస్టేక్ వల్ల హీరోహీరోయిన్ల మధ్య బాండింగ్ ఏర్పడటం ఈ టీజర్‌లో ఆసక్తికరమైన అంశం. హీరో విక్కీ తను అనుకున్న రెస్టారెంట్ బిజినెస్‌లో సక్సెస్ అయ్యాడా? హీరోయిన్ ప్రేమను విక్కీ ఎందుకు వద్దనుకున్నాడు? తన తండ్రికి సంబంధించి విక్కీకి ఉన్న గతమేంటి? ఈ ప్రశ్నలతో క్యూరియాసిటీని క్రియేట్ చేస్తూ టీజర్ సాగింది. ఆనంద్ భారతి, రాకేష్ మాస్టర్, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రసూల్ ఎల్లోర్, సంగీతం: శివప్రసాద్, నిర్మాణం: వేలార్ ఎంటర్‌టైన్మెంట్స్.

# సెప్టెంబర్ నుంచి స్పిరిట్?



ప్రస్తుత పరిస్థితుల్లో ఒకే హీరో సినిమాలు రెండుమూడు సెట్స్‌పై ఉంటే.. షెడ్యూల్ ప్లానింగ్‌లో ఇబ్బందులు తప్పవ్. ఒకప్పటి మేకింగ్ స్టైల్ వేరు. ఇప్పటి మేకింగ్‌స్టైల్ వేరు. దాంతో హీరో డేట్స్‌ని దృష్టిలో పెట్టుకొని ఓ పాన్ ప్రకారం షెడ్యూల్ వేసుకోవాల్సిన పరిస్థితి. అసలు విషయం ఏంటంటే.. డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్' సినిమాను సెప్టెంబర్ నుంచి లైన్‌లోకి తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారం, ఒకసారి ప్రభాస్ 'స్పిరిట్' సెట్‌లోకి ఎంటరైతే ఆ సినిమా పూర్తయ్యేంత వరకూ మరో సినిమాకు పనిచేసే పరిస్థితి లేదు. ప్రభాస్ ఇప్పటికే 'ది రాజాసాబ్' సినిమాను దాదాపు పూర్తి చేసేశారు. ఇక 'ఫౌజీ' సినిమా 50శాతం మాత్రమే పూర్తయింది. ఈ సినిమాను పూర్తిచేయాల్సిన బాధ్యత ప్రస్తుతం ప్రభాస్‌పై ఉంది. కానీ ఆయన 'స్పిరిట్' సెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడంటే.. 'ఫౌజీ'ని కొన్నాళ్లు పక్కన పెట్టినట్టే. అందుకే.. ప్రభాస్‌కి ఇబ్బంది లేకుండా సందీప్‌రెడ్డి వంగా పక్కాగా షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారట. సెప్టెంబర్ నుంచి అనుకున్నట్టే 'స్పిరిట్' షూటింగ్‌ని ఆయన మొదలుపెడుతున్నారు. రెండుమూడు నెలలు పాటు జరిగే ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ లేని సీన్స్‌ని సందీప్ షూట్ చేస్తారట. ఈలోపు 'ఫౌజీ'ని కంప్లీట్ చేసి, ఈ ఏడాది చివరికి 'స్పిరిట్' సెట్‌లోకి ప్రభాస్ ఎంట్రీ ఇస్తారని తెలుస్తున్నది. ఏదేమైనా విరామం లేకుండా షూటింగ్‌లు చేస్తూ సాటి హీరోలకు ప్రేరణగా నిలుస్తున్నారు ప్రభాస్.



# కుర్రాళ్ల కలల రాకుమారి..

ఈ హీరోయిన్ మరెవరో కాదండి.. సోనాల్ చౌహాన్. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ చదువు పూర్తి చేసిన తర్వాత మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. 2005లో మిస్ ఇండియా టైటిల్ గెలుచుకున్న ఈ అమ్మడు.. అదే ఏడాది మలేషియాలో జరిగిన మిస్ వరల్డ్ టైటిల్ సైతం గెలుచుకుంది. ఇక 2006లో ప్రముఖ సంగీత స్వరకర్త హిమేష్ రేషమ్మియా ఆల్బమ్ లో ఛాన్స్ కొట్టేసింది. ఈ పాట భారీ విజయాన్ని సాధించిన తర్వాత 2008లో విడుదలైన హిందీ క్రైమ్ డ్రామా చిత్రం జన్నత్ లో కనిపించింది. ఇది ఆమెకు మొదటి సినిమా. ఈ సినిమా ఆమెకు పెద్ద హిట్. దీంతో ఆమెను 'ది జన్నత్ గర్ల్' అని పిలవడం మొదలుపెట్టారు. సోనాల్ చౌహాన్ ఒకే ఒక్క సినిమాతో జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత సోనాల్ నటించిన 3G, బల్దాన్ చిత్రాలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. దీంతో నెమ్మదిగా ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. కొన్నాళ్లుగా సినిమాలకు దూరంగా ఉండిపోయింది. చివరగా తెలుగులో 2022లో వచ్చిన ఎఫ్ 3 సినిమాలో కనిపించింది సోనాల్. అలాగే 2023లో విడుదలైన ఆదిపురుష్ మూవీలో కనిపించింది. ఇందులో రావణుడి భార్య మండోదరి పాత్రను పోషించింది. ఈసినిమా డిజాస్ట్ర కావడంతో ఆ తర్వాత మరో సినిమా చేయలేదు. కొన్నాళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్న సోనాల్.. ఇటీవల ముంబైలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో కనిపించడంతో ఫ్యాన్స్ ఆశ్చర్యపోయారు. ప్రస్తుతం ఆమెకు ఇన్‌స్టాలో 8.2 మిలియన్ మంది ఫాలోవర్స్ ఉన్నారు.

# మోసపోయిన అనసూయ..



బుల్లితెరపై సినీప్రయాణం స్టార్ట్ చేసి ఇప్పుడు సినీరంగంలో మంచి గుర్తింపు తెచ్చుకుంది అనసూయ భరద్వాజ్. యాంకర్‌గా కెరీర్ ప్రారంభించి ఇప్పుడు నటిగా ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. రామ్ చరణ్, డైరెక్టర్ సుకుమార్ కాంబోలో వచ్చిన రంగస్థలం సినిమాలో రంగమ్మత్త పాత్ర అనసూయ కెరీర్ మలుపు తిప్పింది. అయితే తాజాగా తాను ఇప్పుడు ఆన్‌లైన్‌లో మోసానికి గురయ్యానంటూ పోస్ట్ పెట్టింది. తన దగ్గర డబ్బులు తీసుకుని..ఇప్పటికీ సరైన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేసింది. అనసూయ నెల క్రితం ట్రుఫుల్ ఇండియా అనే క్లాతింగ్ వెబ్ సైట్ లో కొన్ని దుస్తులను ఆర్డర్ పెట్టింది. ముందే డబ్బులు చెల్లించింది. కానీ ఇప్పటికీ తనకు సదరు వస్తువులు రాలేదని.. అదే టైంలో రీఫండ్ కూడా రాలేదని చెప్పుకొచ్చింది. సొంతంగా దుస్తులు అమ్ముతున్నామని చెప్పి డబ్బులు కాజేస్తున్నారని మండిపడింది. ఈ విషయంపై తాను స్పందించకూడదని అనుకున్నానని.. కానీ మిగతా వారు తనలాగా మోసపోవద్దని చెప్పేందుకే ఈ పోస్ట్ చేసినట్లు పేర్కొంది. అనసూయ మాత్రమే కాకుండా చాలా మందికి ఇలాంటి ఆన్ లైన్ మోసాలు ఎదురవుతున్నారు. అందుకు తగినట్లే సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటారు. ఇప్పుడు అనసూయ సైతం ఆన్ లైన్ మోసానికి గురైంది. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం అనసూయ రెండు తమిళ సినిమాలు చేస్తుంది. అలాగే తెలుగులో పలు రియాల్టీ షోలలో పాల్గొంటుంది. తెలుగులో చివరగా పుష్ప 2 చిత్రంలో కనిపించింది.

# ప్రముఖ నటుడు కోటా శ్రీనివాసరావు కన్నుమూత

.ప్రముఖ నటుడు కోటా శ్రీనివాసరావు కన్నుమూశారు. 83 ఏండ్ల వయస్సున్న ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. 1978లో ప్రాణం ఖరీదు సినిమాతో సినీరంగ ప్రవేశం చేసిన కోటా 750కిపైగా చిత్రాల్లో నటించారు. తన 4 దశాబ్దాల సినీ ప్రయాణంలో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, కమెడియన్‌గా ఎన్నో విలక్షణ పాత్రలు పోషించారు. తొమ్మిది నది పురస్కారాలు అందుకున్న ఆయనను 2015లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందించింది. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కోటా ప్రసాద్ ఉన్నారు. 2010 జూన్ 21న రోడ్డుప్రమాదంలో ప్రసాద్ మృతిచెందారు. కోటా మృతి పట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.



1942 జులై 10న కృష్ణాజిల్లా కంకిపాడులో కోటా శ్రీనివాసరావు జన్మించారు. బాల్యం నుంచి నాటకాలంటే చాలా ఆసక్తి కనబడిరిచేవారు. 1978లో 'ప్రాణం ఖరీదు'తో సినీరంగంలోకి అరంగ్రేటం చేశారు. కోట శ్రీనివాసరావుకు దర్శక నిర్మాత క్రాంతికుమార్ తొలి అవకాశం ఇచ్చారు. తన నటన, డైలాగ్ డెలివరీతో విశేష గుర్తింపు తెచ్చుకున్నారు. ఒకే రకమైన పాత్రలకు పరిమితం కాకుండా, హాస్యం, విలనిజం, సెంటిమెంట్, పౌరాణికం... ఇలా ఏ తరహా పాత్రనైనా తనదైన శైలిలో పండించారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళం భాషల్లోనూ పలు చిత్రాల్లో నటించారు. సినిమాల్లోకి రాకముందు స్టేట్‌బ్యాంకులో పనిచేశారు. సినిమాల్లోనే కాదు.. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. 1990లలో బీజేపీలో చేరిన ఆయన 19992004 వరకు విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా పనిచేశారు. వృద్ధాప్య సమస్యల కారణంగా ఇటీవల కాలంలో సినిమాలకు దూరంగా ఉంటున్నారు. 2023లో వచ్చిన 'సువర్ణ సుందరి' ఆయన చివరి చిత్రం. ప్రతిఘటన, గాయం, తీర్పు, లిటిల్ సోల్జర్స్, గణేష్, చిన్నా, ఆ నలుగురు, పెళ్లైన కొత్తలో చిత్రాలకు గాను నంది అవార్డులు అందుకున్నారు.

**కోటను ఓవర్‌నైట్‌లో స్టార్‌ను చేసిన సినిమా ఏదంటే..**

కెరీర్ మొదట్లో స్టేజీపై నాటకాలు ప్రదర్శించే ఈయన.. అంచలంచెలుగా ఎదుగుతూ తెలుగు సినిమా విలనిజానికి కొత్త భాష్యాన్ని నేర్పాడు. అయితే ప్రారంభంలో సినిమాల అవకాశాల కోసం అందరిలాగే కోట శ్రీనివాసారావు కూడా కష్టపడేవాడు. ప్రాణం ఖరీదు, కుక్క అనే సినిమాల్లో చిన్ని చిన్న వేషాలతో కెరీర్ మొదలుపెట్టి, వందేమాతరం సినిమాలో మంచి పాత్రను సంపాందించాడు.

అయితే ఇవన్నీ కాకుండా తను సినీ పరిశ్రమలో పాతుకపోవడానికి కారణమైన సినిమా గురించి కోట ఓ సందర్భంలో చెప్పారు. నా కెరీర్‌కు కీలకమైన సినిమా ప్రతిఘటన (Pratighatana) . ఇది నా కెరీర్‌ను స్టాండ్ చేసుకోవడానికి ఉపయోగపడింది. వందేమాతరం సినిమా చేస్తున్నప్పుడు టి.కృష్ణ నాకు ఈ సినిమా గురించి చెప్పాడు. అయితే మొదట కథ చెప్పినప్పుడు నా పాత్ర ఇందులో కూడా చిన్నదే. పార్టీ అధ్యక్షుడుగా ఒకే సన్నివేశం రాశారు నా కోసం.

సోదరి సోదరిమణులారా అని ప్రసగించాల్సిన సీన్ అది. ఇక ఆ డైలాగ్‌ను నా శైలిలో తెలంగాణ యాసలో చెప్పేసరికి టి.కృష్ణ అది బాగా నచ్చింది. అప్పుడు అక్కడ వున్న రచయిత పీఎల్ నారాయణకు చెప్పి నా మీద అదే శైలిలో మరో నాలుగైదు సీన్లు రాయమని చెప్పారు టి.కృష్ణ. రాత్రంతా కూర్చుని నా కోసం ఎనిమిది సన్నివేశాలు ప్రీపేర్ చేశారు. షూటింగ్ పూర్తయింది.. సినిమా విడుదలైంది. ఇక ఈ సినిమా తెచ్చిన పేరు గురించి అందిరికి తెలిసిందే. ఓవర్‌నైట్ లో ప్రతిఘటన సినిమా నన్ను స్టార్‌ను చేసింది. ఆ తరువాత వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు' అని చెప్పుకొచ్చారు.

Printed and Published, Editor & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com